


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 211 | కర్నూలు | శనివారం ఆగష్టు 30 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది**
**ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది**
**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



న్యూ డిల్లీ ఆగస్టు 29(శ్రీచక్ర) భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని జపాన్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టోక్యో లో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుందని, విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని అన్నారు. పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. భారత్ అభివృద్ధిలో జపాన్ కీలక భాగస్వామి అని అన్నారు. 'ప్రపంచం కేవలం భారతదేశాన్ని మాత్రమే చూడటం లేదు. భారత్‌పై ఆశలు పెట్టుకుంది. భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించింది. మెట్రో రైళ్ల నుంచి సెమీకండక్టర్లు, స్టార్టప్‌లు.. ఇలా అనేక రంగాల్లో తోడ్పాటు అందించింది. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి' అని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. ప్రభుత్వ పరంగా పారదర్శకమైన విధానాలను అవలంభిస్తున్నట్లు చెప్పారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరించారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోసెక్టార్‌లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోదీ సూచించారు.

# పర్యాటకులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు




విశాఖపట్నం, ఆగస్టు 29(శ్రీచక్ర) : విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారంటూ ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్‌కు టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపికైందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ పడుతోందని వివరించారు. మహిళలకు విశాఖ సురక్షిత చిరునామాగా మారిందని.. ఇది మనమంతా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250కే 24 గంటలపాటు ఈ టికెట్టు వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణహితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్‌లు నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాగా, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తోట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

# వివాదాస్పదమైన అగ్రనేత రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయన తల్లిపై ఓ వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు**
**ఇందుకు గానూ మోదీకి రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని అమిత్ షా డిమాండ్**

బీహార్ ఆగస్టు 29(శ్రీచక్ర) ;కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర వివాదాస్పదమైంది. ఈ యాత్రలో ఓ వ్యక్తి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫైర్ అయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందుకు గానూ మోదీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'అనుచిత వ్యాఖ్యలకు గానూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లి, దేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి' అని షా డిమాండ్ చేశారు. 'మోదీ తల్లి చాలా పేద కుటుంబంలో తన జీవితాన్ని గడిపారు. తన పిల్లలను అత్యున్నత విలువలతో పెంచారు. అలాంటి మనిషిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. దీన్ని దేశ ప్రజలు ఎప్పటికీ సహించరు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అత్యంత దిగజారాయి. కాంగ్రెస్ పార్టీ దాని పాత స్వభావాన్ని, సంస్కృతిని తిరిగి తీసుకొచ్చింది. దేశ రాజకీయాల్లో విషం నింపుతోంది' అంటూ షా మండిపడ్డారు.



# ఉగ్రవాదంపై పోరులో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయం : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ-రిపోర్టిం గ్ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదంలో ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ కీలకపాత్ర పోషించింది. స్కోప్ ఎమినెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర గురించి మాట్లా డారు. ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామితులలో ప్రభుత్వ రంగ సంస్థలు బాగా పనిచేశాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడింట ఒక వంతు లాభాలను ఆర్జిస్తున్నాయని, గత దశాబ్దంలో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సుపరిపాలన, పారదర్శకత రంగంలో ప్రమాణాలను నిర్దేశించాయని ముర్ము తెలిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ.. స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయ న్నారు.


# ఎస్టీ జాబితాలో లంబాడీ, సుగాలీ, బంజారాలు.. కేంద్రానికి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుతాన్వికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బం జారాలను ఎస్టీ జాబితా లో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది.



# అన్ని మతతాలు మత సామరస్యాన్ని పాటించాలి :న్యాయవాది అబ్దుల్ ఖాదిర్



కర్నూలు, ఆగస్టు 29(శ్రీచక్ర): కర్నూలు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాస్ ఆడిటోరియం పీస్ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివర్యంలో జరిగింది. ఈ సంవత్సరం జరుగుతున్న వినాయక నవరాత్రి మహోత్సవాలు మరియు మిలాదున నబీ వేడుకలు సందర్భంగా మౌలానా అడ్వకేట్ అబ్దుల్ ఖదీర్, ప్రధాన జిల్లా ప్రభుత్వ ఖాజీలు మాట్లాడుతూ మత సామరస్య పాటించాలని, అన్ని మతాలు శాంతి, ప్రేమ అనుబంధాల గురించి హితువు పలుకు తున్నాయని వివరించారు. సమావేశంలో ప్రధాన అంశాలు కర్నూలు నగరం, ఆదోని పట్టణంలో నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కోడుమూరు, పత్తికొండ, గూడూరు, ఎమ్మిగనూరు సహా జిల్లాలోని అన్ని మండలాలు ? గ్రామాలలో వినాయక ఉత్సవాలు కూడా ప్రశాంతంగా, వైభవంగా జరగాలని చూచించారు. మంటప నిర్వాహకులకు ప్రత్యేక మార్గదర్శకాలు, మత సామరస్య వాతావరణం కోసం సమన్వయంపోలీస్ శాఖతో పాటు అన్ని శాఖల సమగ్ర సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో హిందూ ? ముస్లిం మత పెద్దలు, పుర ప్రముఖులు, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డిఎస్పీలు, పలువురు సిఐలు ముఖ్య అతిథులుగా హాజరై సూచనలు అందించారు. ఈ వినాయక చవితి మరియు మిలాదున్ నబీ పర్వదినాలు అందరికీ సమృద్ధి సౌభాగ్యం ? శాంతి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ నూరేళ్ళకో, 30 ఏళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. సముద్ర జలాలు లేని తెలంగాణ వరద జలాలతో శోక సంద్రమైం ది. కామారెడ్డిలో మొదటి అంతస్తు భవనాలను వరద నీరు ముంచేయడం ఏమిటీ? కామా, ఫుల్ స్టాప్ లేని వరదలు ఏ ప్రదేశాన్నయినా ఎపుడైనా తీవ్ర ఉధృతితో కబళించొచ్చనే సంకేతాలేనా? అనేవి విస్మ య ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు అనేక జవాబులు, విశ్లేషణలు, కారణాలు, వాదనలు రకరకాలుగా పోటెత్తుతున్నాయి. కామారెడ్డి, మెదక్, ములు గు సహా అనేక చోట్ల వరద గాయం 360 డిగ్రీల్లో మామూలుగా లేదు. ఎక్కడికక్కడ మానవ స్వార్థాలు, తప్పిదాలకు తోడు లో పభూయిష్ట విధానాలు స్ఫురణకు రావొ చ్చు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా రెండు రోజుల్లోనే సాధారణ వర్షపా తా నికి అనేక రెట్లు అధికంగా కుండపోత కురిసింది. అది గణాంకాల్లో 60 సెంటీ మీట ర్ల మేర అయినప్పుడు ఎవరేం చేస్తారనే నిట్టూర్పులూ పారొచ్చు. నీటి కోసం రా ష్ట్రాల మధ్యరా జుకున్న వివాదాల ధ్వని వినిపిస్తుండగానే.. ఎటుచూసినా అదే నీరు ఏరులై పారి నేలను, ఆస్తులను, పంటలను ముంచెత్తడం చూస్తున్నాం. ఉదాహరణకు మనం బండిని సరిగ్గా నడిపిస్తే అది మన ల్ని క్షేమంగా గమ్యానికి చేరుస్తుంది. అయి తే అదే బండిని సక్రమంగా నడపకుండా, విచక్షణకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారీతిన వాడేస్తే ఏదో ఒక ఘడియలో మొరాయిస్తుంది. సకాలంలో చేర్చాల్సిన చోటుకు చే ర్చకపోగా, ఆ బండిని తిరిగి మనమే మో యాల్సి వస్తుంది. వర్షం, వరదల నిర్వహణపై మనకు సోయి ఎలా ఉండాలనేది చె ప్పేందుకు ఈచిన్న థియరీచాలు.ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ 30 ఏళ్లకో, నూరేళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. తాత్కాలిక, సమీప, దీర్ఘకాలిక ప్రణాళికల యుక్తి కచ్చితంగా ఉండాలి.పాలకులు, ప్రతిపక్షాల పరస్పర నింద లు వేసుకోవడం చూస్తూనే ఉంటాం. వారి మాటల కుండపోతలకు తక్కువేం ఉండ దు. పదేళ్ళలో వారేం చేశారంటే.. ఎక్కువ కాలం పాలించిన, ఇపుడూ పాలన చేస్తున్న వారిదే పాపం అనే సారాంశంగా మాటకు మాట పోటెత్తుతుంది. ఈ రొటీన్ తీరుకు నీరొదిలి.. నీళ్లను కాపాడటానికి అదే సమయంలో ఇలాంటి గండాలు పునరావృతం కాకుండా ఉపాయాలు యోచించాలి.మ న పాలకుల విధానాలు భలే ఉంటాయి. రూ.వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుల కట్టడంపై చూపించినంత ఆసక్తి.. ఇప్పటికే ఉన్నవాటి నిర్వహణ కోసం వెచ్చించడానికి మాత్రం మనసు రాదు. వందకు పైగా సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం డ్యామ్‌ను ఈసారి అత్యధిక వరద ముంచెత్తింది. సు మారు 1.82 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్టు ఓ అంచనా. ఇలాంటి జలాశయాల పటిష్టానికి మాత్రం నాయకులు ముందుకు రారు. మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ము గుస్తుందనగా వరదలు కొత్త దారులను వెతుక్కోవడం చూస్తున్నాం. తెలంగాణలో గడిచిన 48 గంటల్లో ఆయా చోట్ల 200 మి.మీ. నుంచి 440 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు జలాశయం సామర్థ్యం సుమారు 2 టీఎంసీలు. అలాంటి ప్రాజెక్టులకు సరిపడా ఎన్నో టీఎంసీల నీరు దారి తప్పి వృథా అవడమే కాకుండా అనేక కష్టనష్టాలను చుట్టు ముట్టించింది.రాష్ట్రంలో గడిచిన రెండు రోజుల్లో మొత్తంగా సగటున 29.1 మి. మీ. వర్షపాతం రికార్డయింది. ఆగస్టు 21 నుంచి 27 వరకు వారం రోజుల్లో చాలా జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం నమోదైంది. ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం సుమారు 210 మి.మీ. (ఒక నెల మొత్తం) కాగా.. గత రెండు రోజుల్లో కురిసిన వర్షం చూసుకుంటే దాదాపు 3-4 రె ట్లు ఎక్కువగా ఉ ంది. కామారెడ్డి, మెదక్, ములుగు జిల్లాల్లో 200 నుంచి -400 మి. మీ. వరకు పెద్ద మొత్తంలో వర్షం కురిసింది.ఇది సాధారణంతో పోలిస్తే 10 రె ట్లు ఎక్కువ. కామారెడ్డి జిల్లాలో బుధవా రం అర్గొండలో 418.3 మి.మీ., రాజంపేటలో 440. 5 మి.మీ. వర్షం, కామారెడ్డి టౌన్‌లో 308. 5 మి.మీ, భిక్నూర్‌లో 238 మి.మీ., లింగంపేటలో 120.3 మి. మీ., టెక్మాల్‌లో 183.3 మి.మీ., హవేలీఘనపూర్‌లో 316 మి.మీ. వర్షపాతం నమో దైంది. సాధారణ వర్షాలు మాత్రం కావు. గత కొన్ని రోజులుగా మే ఘ విస్ఫోటం అనే పదం ఎక్కువగా వినిపిస్తుంది. రెండు నుంచి 4 గంటల్లో ఒకే ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని మేఘ విస్ఫోటం అని పిలుస్తారు.

## కూటమి ప్రభుత్వంలోనే మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం,



ఎమ్మిగనూరు, ఆగస్టు, 29( శ్రీ చక్ర):-కూటమి ప్రభుత్వం 16, 347 మెగా డీఎస్సీని దిగ్విజయంగా పూర్తి చేసిందని ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం డీఎస్సీకి సమాధి కట్టిందని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ డిఎస్సి అసలు పట్టించుకోకుండా ఒక్క నోటిఫికేషన్ కూడా ప్రకటించడలేదన్నారు. దొడ్డిదారిన యువత బాగు పడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి వైసిపి పార్టీ ఓర్వలేక బురద చెల్లుతున్నారని మండిపడ్డారు. నాడు,నేడులో కేవలం రంగులు పూసి అవినీతి చేసి దండుకున్నారన్నారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసిన వైసీపీ 14 నెలల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హోదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపి 1 లక్ష 80 వేల 208 పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉ పాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులుభర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బదుల విధానం ఉండగా తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బదులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా సాయి శక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు.అలాగే ఎమ్మిగనూరు ప్రాంతానికి రైల్వే లైన్ కూడా క్లియర్ అయిందని, కేంద్ర ప్రభుత్వం డిపిఆర్ ను సిద్ధం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండ్ల దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**దేవస్థానం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లెక్కల కాంత రెడ్డి, తొమ్మిది మంది పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం.విశిష్ట అతిథులుగా హాజరైన, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్, సినీ హీరో గుత్తికొండ కార్తికేయ**






ఆత్మకూరు. ఆగస్టు 29 . శ్రీ చక్ర.వింజమూరు మండలం నల్ల గొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వేంచేసి యున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి, నూతన చైర్మన్ మరియు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ సినిమా హీరో గుత్తికొండ కార్తికేయ గారు హాజరయ్యారు. మాజీ చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి నివాసం వద్ద అతిథులకు ఘన స్వాగతం పలికారు. చైర్మన్ నివాసం నుండి ముఖ్య అతిథులు పాలక మండల సభ్యులు ఆలయం వరకు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు భాజ భజంత్రీలు, మేళ తాళాలు, బాణాచంచాలు లతో ఊరేగింపుగా వెళ్లారు. ముందుగా క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి, అధినాయకుడు గణపతికి, బోలా శంకరుడు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం గర్భగుడి వెలుపల ప్రాంగణంలో ఆలయ ఈవో శాంతయ్య ఆలయ చైర్మన్ గా లెక్కల కాంతారెడ్డి, చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అక్కడే పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశిష్ట అతిథులు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి, లెక్కల చిన్న కొండారెడ్డి కుటుంబం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ ఆలయం అభివృద్ధి చెంది ఈ ప్రాంతానికి తలమానికం అవుతుందని చెప్పారు. అంతకుముందు పనిచేసిన చైర్మన్లు పాలకమండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అభినందించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. సినీ హీరో కార్తికేయ మాట్లాడుతూ, మా అత్తగారైన లెక్కల లక్ష్మీకాంతరెడ్డి, ఆలయ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయడం అందుకు నేను రావడం ఆనందంగా ఉందన్నారు. మామగారు ఎల్ సి కొండారెడ్డి ఆలయం గురించి ఎప్పుడూ చెప్తూ ఉంటారని, పెళ్లి సమయంలో వచ్చానని, ఇది రెండో పర్యాయం రావడం అని తెలిపారు. తిరుపతి,శ్రీశైలం ,అన్నవరం, తదితర ఆలయాల చేరువలో లక్ష్మీ నరసింహ స్వామి వెలుగొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు లెక్కల చిన కొండారెడ్డి మాట్లాడుతూ పాలకమండలి సభ్యులలో ఎక్కువ మంది మహిళలు ఉండడం మహిళా చైర్మన్ ఉండడం విశేషం అన్నారు. ఆలయ అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం వక్తలను, పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఉదయగిరి బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు,పొలిటికల్ మేనేజర్ మాలే పార్టీ చైతన్య, ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల, మాజీ చైర్మన్లు భోగి రెడ్డి నాగిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, లెక్కల మాలకొండ రెడ్డి, అన్నపరెడ్డి మురళీధర్ రెడ్డి, అన్నపురెడ్డి మోహన్ రెడ్డి, రూపునేని వెంకటేశ్వర్లు నాయుడు, లెక్కల చిన్న కొండారెడ్డి,లెక్కల రాజశేఖర్ రెడ్డి, బొల్లా వెంకటకృష్ణ, ఆకిలి రవి ప్రసాద్, అంకినపల్లి నరసింహులు, మిాసాల నరసమ్మ, భోగి రెడ్డి శార్వాణి, చంచల సుభాషిని, పొన్నూరు అంకమ్మ, గ్రామ పెద్దలు నాయకులు, ఆయనకినపల్లి ఓబుల్ రెడ్డి, అంకినపల్లి శివశంకర్ రెడ్డి, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కటకం ప్రసన్నకుమార్,చల్లా శ్రీనివాసుల యాదవ్, కొండారెడ్డి, రూపు నేని రత్నం, గాలి రామ్మోహన్ నాయుడు, గాలి నరసప నాయుడు, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, పాములపాటి మాల్యాద్రి, మద్దూరి రాజగోపాల్ రెడ్డి, పోలనేని చంద్రబాబు నాయుడు,ఆలయ ఈవో శాంతయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి, అన్నపురెడ్డి తిరుపాలు రెడ్డి, అన్నపురెడ్డి ధర్మారెడ్డి, బొల్లా సుబ్రహ్మణ్యం, బొమ్ము పెంచల రెడ్డి, బొమ్ము నరసింహారెడ్డి, వీరం రెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూపినేని అశోక్, భోగి రెడ్డి ఓబుల్ రెడ్డి, లెక్కల మురళి తదితరులు ఉ న్నారు.

## ప్రభుత్వ ఆదేశాలు అమలు పరిచేందుకు సిద్ధం

**అందరూ సహకరిస్తే ప్రభుత్వ పథకాలు ముందుకు తీసుకెళ్తా ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు రావు వెల్లడి**




సంగం. ఆగస్టు 29. శ్రీ చక్ర. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలపరిచిన. ఖ4. కార్యక్రమాన్ని సంగం నేతాజీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమం శుక్రవారం తన కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన విక్రమ సింహపురి యూనివర్సిటీ చైర్మన్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస్ రావు హాజరయ్యారు. అక్కడ ఏర్పాట్లు చేసిన బహిరంగ సభలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సహకారం అందిస్తే యువతను ముందుకు తీసుకువెళ్లి వారి ద్వారా మిగిలిన వారికి ఆదర్శంగా నిలబడేందుకు అవకాశం కల్పించవచ్చునని ఆయన తెలిపారు. ముఖ్యంగా నిరుపేదలకు పి ఫోర్ సంబంధించిన పథకం ద్వారా ఉచితంగా విద్యతో పాటు ఉండేందుకు హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేసిన నేతాజీ డిగ్రీ కంస్పాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రభుత్వ పథకానికి సంబంధించి అధికార యంత్రాంగం సహకారం అందించి విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి టాలెంట్ను బయట పెట్టి. విద్యార్థిని భవిష్యత్తు మారిపోతుందని ఆయన తెలిపారు. అలాంటి వారి వలన మిగిలిన వారికి ఆదర్శంగా నిలబడేందుకు అవకాశం కల్పించవచ్చునని ఆయన తెలిపారు.నేతాజీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినులకు ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేసిన రూములను నూతనంగాప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ వేమారెడ్డి , ఎంపీడీఓ షాలెట్,ఎస్సై రాజేష్, టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి , సంగం సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు కాకు మధుసూదన్ రావు, పిట్టు పట్టాభిరామిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు





కర్నూలు స్పోర్ట్స్, ఆగష్టు 29 (శ్రీచక్ర) :కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్టేడియంలో ఉన్న పద్మభూషణ్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ హాకీ పితామహుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 1975 సంవత్సరం నుంచి ఆగస్టు 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. ధ్యాన్ చంద్ హాకీ క్రీడకు సంబంధించి భారత దేశానికి మూడు సార్లు ఒలింపిక్ లో పథకాలు తీసుకుని వచ్చారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగ్గ వ్యక్తి ధ్యాన్ చంద్ భారతదేశంలో పుట్టడం గర్వంగా ఉందన్నారు. ధ్యాన్ చంద్ గొప్ప తనాన్ని డాక్టర్. శంకర్ శర్మ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి భూపతి రావు, క్రీడా నాయకులు రామాంజనేయులు, నాగరత్నమయ్య, గంగాధర్, పరుశ రాముడు, ప్రభాకర్, ప్రవీణ్ కుమార్, పాపా శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నబి సాహేబ్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన్ చంద్ స్ఫూర్తిగా క్రీడల్లో రాణించాలి



కర్నూలు స్పోర్ట్స్, ఆగష్టు 29 (శ్రీచక్ర) : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా తీసుకొని చక్కటి ప్రతిభ కనబరిచి క్రీడల్లో రాణించి దేశానికి గర్వకారంగా నిలవాలని కర్నూలు జిల్లా ఒలంపిక్ ఒలంపిక్ సంఘం సీఈవో పి విజయకుమార్ అభిప్రాయపడ్డారు. స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కర్నూలు స్టేడియంలోని ధ్యాన్ చంద్ విగ్రహానికి జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యులు పూలమాలలతో ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ దేశం గర్వించదగ్గ క్రీడాకారుడని అన్నారు. దేశంలోని మొట్టమొదటి ఒలంపియన్ పేరుందిన ధ్యాన్ చంద్ ఒలంపిక్స్ లో హాకీ క్రీడలో పలు గోల్స్ సాధించి భారతదేశాన్ని గెలిపించాలని చక్కటి ప్రతిభ కనబరిచి దేశానికి వన్నెతెచ్చారని అన్నారు. ఆయన క్రీడా సేవలను గుర్తించి ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం క్రీడా దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా కర్నూల్ డిఎస్డిఓ భూపతిరావు, ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలంటే ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని క్రీడా లోకానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పి సునీల్ కుమార్, ఒలంపిక్ సంఘం సభ్యులు డాక్టర్ రుద్రారెడ్డి, అవినాష్ శెట్టి, శివ, సతీష్, శ్రీనివాసులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనానికి తరలిన గణనాథులుగణనాధుని నైవేద్యం అందజేస్తున్న చిన్నారి రుద్విక కట్టా.శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిమజ్జనానికి వినాయకుని బొమ్మతో సిద్ధంగా ఉన్న యువకులు**

కోట ఆగస్థు 29 (శ్రీ చక్ర) : కోట మండలంలో వివిధ గ్రామాల నుండి గణనాధులను శుక్రవారం నిమజ్జనానికి భారీ స్థాయిలో తరలించారు.యువత తప్పెట్లు తాళాలతో కేరింతల కొడుతూ జై బోలో గణేష్ మహరాజ్ కి జై అను నినాదాలతో డీజే డాన్సులతో కోలాటములతో తీన్మార్ వాయిద్యములతో బాణాసంచా వేడుకలతో పురవీధులలో భక్తులకు దర్శనమిస్తూ భారీగా మండలంలోని శ్రీనివాససత్రం సముద్ర తీర ప్రాంతానికి తరలి వెళ్లారు.అయితే శ్రీనివాస సత్రంలో నిమజ్జన ఏర్పాటు కొరకు పోలీసు బందోబ[illegible] తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కోట క్రాస్ రోడ్డు వద్ద కట్టా. శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాక్టర్ లో వినాయక బొమ్మ ను నిమజ్జనానికి సిద్ధం చేశారు



## సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఆగస్టు 29 (శ్రీచక్ర): సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఈఓ ను ఆదేశించారు..శుక్రవారం మెగా డీఎస్సీ 2025 కు సంబంధించి నన్నూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న శ్రీనివాస బీఎడ్ కాలేజీ లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తూ వెరిఫికేషన్ గురించి అధికారులతో ఆరా తీశారు... సర్వర్ సమస్యలు లేకుండా, నిరం తర విద్యుత్ సౌకర్యంతో హై ఇంటర్నెట్ స్పీడ్ తో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు ఎక్కడా ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాప్యం కాకుండా దృవీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్ల పరిశీలనకి సంబంధించి ఏరోజుకారోజు వ్యక్తిగత లాగిన్లలో సమాచారం అందుతుందని డీఈఓ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు అబ్రహాం, ప్రతాపరెడ్డి, కడప ప్రాంతీయ సంచాలకులు బీఎడ్ కాలేజి ఇంచార్జి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, డీఈఓ శామ్యూల్ పాల్ , నంద్యాల డిఈఓ జనార్దన్ రెడ్డి, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## వచ్చే నెల ఏడవ తేదీ లోపు ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు ఖాళీ చేయాలి

కర్నూలు, ఆగస్టు 29: నగరం లోని ఏ.బి,సి క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు వచ్చే నెల ఏడవ తేదీ లోపు ఖాళీ చేయాలనిజిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఏబీసీ క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్ లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఏ,బీ,సీ క్యాంపుల్లోని ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు సెప్టెంబర్ 7వ తేదీ లోపు ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరించారు.. ఖాళీ చేయని పక్షంలో రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో కూడిన బృందం ద్వారా ఖాళీ చేయించడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

## జిల్లాలో 3 వ రోజు కొనసాగుతున్న వినాయక నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలు

### ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఆగస్టు 29 (శ్రీచక్ర): జిల్లా వ్యాప్తంగా 2,757 విగ్రహాలు ( ఆయా సబ్ డివిజన్ లలో కర్నూల్ 612, ఆదోని 143, ఎమ్మిగనూరు 832, పత్తికొండ 1170) నిమజ్జనం జరిగే ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించామన్నారు. నిమజ్జనం ప్రాంతాలకు చిన్నపిల్లలు, వృద్దులను దూరంగా ఉంచే విధంగా గణేష్ ఉత్సవ నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాలలలో , వినాయక విగ్రహాలు తరలించే సమయంలో వర్షం కురిస్తే విద్యుత్తు తీగల దగ్గర ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే స్థానిక పోలీసుస్టేషన్ లో గాని డయల్ 100 లేదా డయల్ 112 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.




# రైతులకు నష్టం జరక్కుండా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి

### నాణ్యత పేరుతో మరీ తక్కువకు కొనుగోలు చేయవద్దని ట్రేడర్లకు సూచించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉల్లి ధరల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం అని రైతులకు తెలిపిన కలెక్టర్





కర్నూలు, ఆగస్టు 29 (శ్రీచక్ర): రైతులకు నష్టం జరక్కుండా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు..శుక్రవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తో కలిసి జిల్లా కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించారు..ఉల్లి విక్రయాలపై రైతులతో మాట్లాడి, అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉల్లి రైతులతో మాట్లాడారు.. ఉల్లి నాణ్యతను పరిశీలించారు.. పంట దిగుబడి ఎంత వచ్చింది, గత సంవత్సరం ఎంత రేట్ వచ్చింది, ఈ ఏడాది ఎలా ఉంది అని రైతులతో ఆరా తీశారు..వర్షాల వల్ల పంట దెబ్బ తినిందని, రేట్ చాలా తక్కువగా ఉందని రైతులు కలెక్టర్ కు వివరించారు.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ రైతులకు చెప్పారు..అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ కు ఎంత పరిమాణంలో ఉల్లి వస్తోంది, ఎంతమంది లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు, అమ్మకాల వివరాల గురించి అధికారులతో ఆరా తీశారు..రైతులకు ప్రయోజనం కలిగేలా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరగాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. లైసెన్స్ కలిగిన వ్యాపారులతో కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు..రైతు బజార్లలో కూడా ఉల్లి కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు. వ్యాపారులు నాణ్యత పేరుతో మరీ తక్కువ ధరకు కొంటే ఎలా అని కలెక్టర్ వ్యాపారులను ప్రశ్నించారు.. మహారాష్ట్ర ఉల్లి చాలా ఉండటం వల్ల, వర్షాల వల్ల నాణ్యత లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదని వ్యాపారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు..ఉల్లి నాణ్యతను పరిశీలించామని, కొంత బాగానే ఉందని, నాణ్యత పేరుతో 4 రూపాయలకు, 5 రూపాయలకు కొంటే ఎలా అని కలెక్టర్ ట్రేడర్లను ప్రశ్నించారు..ధరల విషయంలో సహేతుకంగా వ్యవహరించాలని కలెక్టర్ వ్యాపారులకు సూచించారు. రైతులు ఉల్లిని లేట్ ఖరీఫ్ లో సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.. కోడుమూరు లో ఉల్లి విక్రయాలు జరిగేలా మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు ను ఆదేశించారు.. గతంలోనే ఈ అంశంపై చర్చించి, ప్రతిపాదనలు పంపాలని సూచించమని, వెంటనే ఎస్టిమేట్స్ వేయించి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సి బెళగల్, కోడుమూరు, గూడూరు తదితర మండలాల రైతులకు దూరం తగ్గి, ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని మార్కెట్ యార్డ్ లో పనులు నెమ్మదిగా సాగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ఏంటని మార్కెటింగ్ ఎడిని ప్రశ్నించారు..జాప్యం లేకుండా పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ అజ్మత్ బీ, మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, హార్టికల్చర్ ఏడి రామాంజనేయులు,మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి, ఆర్డీవో సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పీఒ) మరింత సమర్థవంతంగా ప నిచేసేలా అభివృద్ధి పొందాలి

### ఒక్కో పంట వారీగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఆగస్టు 29 (శ్రీచక్ర): జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పీఒ) మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల అభివృద్ధి, సమర్థవంతమైన పనితీరుపై జిల్లా కలెక్టర్ జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28 మాత్రమే ఈఖూ లు ఉన్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని ఆదేశించారు..పంటల వారీగా ఎఫ్పీఒలు ఏర్పాటు చేస్తే మార్కెటింగ్ సులభం అవుతుందన్నారు..చిరుధాన్యాలు పండించే వారు, ఆర్గానిక్, ప్రకృతి వ్యవసాయం చేసే వారు, టమోటా పండించే వారు, ఉల్లి పండించే వారు, ఇలా ఒక్కో పంట, ఐటమ్ వారీగా ఎఫ్పీఒలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..ప్రస్తుతం ఉన్న ఈఖూ లు కోల్డ్ స్టోరేజ్, ఫెర్టిలైజర్ అమ్మకాల లాంటి పరిమితమైన కార్యక్రమాలు మాత్రమే చేస్తున్నారని, అలా కాకుండా ఎఫ్పీఒల ద్వారా రైతుల ఆదాయం వృద్ధి చెందేలా మరింత విస్తృతంగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని నాబార్డ్ డీడీఎం, ఎల్డిఎం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందు కోసం ప్రభుత్వ పథకాలు ఏమైనా ఉంటే వాటిని వినియోగించు కునేలా అధికారులు ఈఖూ లను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు..పంటల వారీగా ఎఫ్పీ లను ఏర్పాటు చేసి, వాటిని మార్కెటింగ్ వ్యవస్థ కు అనుసంధానం చేయాలన్నారు. అదే విధంగా స్థానికంగా ఉన్న స్టోర్ లను ఎఫ్పీఒలను కలిపి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లయితే, మార్కెటింగ్ సులభంగా చేసుకోవచ్చని తెలిపారు. ఉల్లి, మిర్చి, టమోటో తదితర పంటలను తరలించేందుకు ఎఫ్పీఒలకు బ్యాంక్ ల ద్వారా రుణాలు ఇప్పించి వాహనాలు ఇప్పించగలిగితే, తద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో ఒక రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్పీఒ) లను ఏర్పాటు చేసి, వారికి కోల్డ్ స్టోరేజ్ యూనిట్ లు ఇచ్చినట్లయితే, అక్కడ స్టోర్ చేసుకున్న కూరగాయలను ప్రభుత్వ వసతి గృహాలకు సరఫరా చేయవచ్చన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, ఎల్డిఎం రామచంద్ర రావు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎఫ్పీఓల ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### ప్రతి శుక్రవారం “ఓపెన్ ఫోరం” కార్యక్రమం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, ఆగస్టు 29(శ్రీచక్ర): నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందడుగులు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో “ఓపెన్ ఫోరం” కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పౌరులు ఎల్ఆర్యస్, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై అర్జీలు సమర్పించారు. పలువురు సందేహాలను వ్యక్తం చేయగా, కమిషనర్ నివృత్తి చేశారు. కొన్ని సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని పౌరులు కూడా కమిషనర్ దృష్టికి తీసుకోరాగ, అక్కడిక్కడే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులను కారణాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు “ఓపెన్ ఫోరం” కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రజల్లో తలెత్తుతున్న సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కరించడమే ఈ ఫోరం ముఖ్య ఉద్దేశమన్నారు. పౌరులకు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చన్నారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రజలు చెప్పాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను వెంటనే ఆదేశిస్తున్నానని తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో మరింత పారదర్శకత పెంపుదలకు దోహదపడతాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతమైన సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిపిపి బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## విభాగాల సమన్వయంతో పనులు చేయాలని ఆదేశం నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి



కర్నూలు, ఆగస్టు 29(శ్రీచక్ర ): కర్నూలు నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 9 మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పైకప్పులపై వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య తనిఖీదారులకు సూచించారు. అలాగే హోర్డింగుల నాణ్యత, స్థితిగతులను పట్టణ ప్రణాళిక విభాగం క్రమం తప్పకుండా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. అన్ని మున్సిపల్ షాపుల్లో పైకప్పులు, బయట గోడలు మరియు అవసరమైన మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కమిషనర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్.ఓ. జునైద్, ఆర్.ఐ. రాజు, తిప్పన్న, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షమించేదే లే...

విజయవాడ, ఆగస్టు 29, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో చాలా మార్పు కనిపిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లడంలో దృష్టి పెట్టడం పక్కన పెడితే మిగిలిన విషయాల్లో ఆయన ఖచ్చితంగా వ్యవహరిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తీసుకోని రాజకీయ పరమైన నిర్ణయాలు ఈ సారి మాత్రం తీసుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ ఏమైనా తప్పులు చేస్తే వెంటనే చర్యలకు దిగేవారు కాదు. దానిపై సాగదీసేవారు. నాడు సోషల్ మీడియా ప్రభావం కూడా తక్కువగా ఉండటంతో అటువంటి ఘటనలపై నిజనిర్ధారణ కమిటీలను వేసేవారు. పార్టీ వారినే పంపి అందులో నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేసేవారు.  అయితే అంతకు ముందు అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న పోచారం శ్రీనివాస రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించారు. అంతే తప్ప మంత్రులు, ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యలు చాలా తక్కువనే చెప్పాలి. ఎక్కువగా పార్టీ క్రమశిక్షణ కమిటీ, నిజనిర్ధారణ కమిటీలను నియమించి కాలయాపన చేస్తూ ఆ ఘటన మర్చిపోయిన తర్వాత షరా మామూలయ్యేది. కానీ ఇప్పుడు అలా కాదు. వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల విషయం తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేయించారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఉండేవి కావని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు.  ఇక గతంలో ప్రజా సమస్యలపై ఎవరైనా ఆందోళనలు చేసినా వెంటనే స్పందించే వారు కాదు. అలాగే విపక్ష నేతలు వెళ్లి అక్కడ పర్యటనలు చేసినా పట్టించుకునే వారు కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు ఛార్జీల పెంపుదలపై ఆయన కఠినంగా వ్యవహరించారు నాడు. కానీ నేడు అలా కాదు. ఏ మాత్రం నిరసనలు, ఆందోళనలు కనిపించినా వెంటనే చంద్రబాబు రియాక్ట్ అవుతున్నారు. మిరప, పొగాకు, చిత్తూరు మామిడి రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో విపక్ష నేత అక్కడ పర్యటనలకు చేయకముందే ఆ సమస్యపై స్పందించారు. తాజాగా దివ్యాంగులను నెలకు పదిహేను వేల రూపాయల పింఛన్లు తొలగించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆందోళనకు దిగితే వెంటనే స్పందించి అర్హులైన అందరికీ ఇస్తామని ఆయనే చెప్పారు. ఇక స్మార్ట్ మీటర్ల విషయంలోనూ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు కమర్షియల్ భవనాలకే పరిమితం చేయడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. చంద్రబాబులో వచ్చిన ఈ మార్పు చూసిన పార్టీ సీనియర్ నేతలు మాత్రం ఆశ్చర్యపోతున్నారు. దసరా పండగకు భారీ బహుమతి ఇచ్చేందుకు సిద్ధమయింది. మూడు లక్షల ఇళ్ల లో గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించింది. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరిభామానాలను చూరగొనే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా ఈ దసరా పండగ నాడు మూడు లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.దసరాకు మూడు లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయించడంతో పాటు రానున్న సంక్రాంతి నాటికి మరో రెండు లక్షల ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఈ ఏడాది దాదాపు ఐదు లక్షల మంది ఇళ్లులేని పేదలకు సొంత ఇంటి కల సాకారమవుతుందని భావిస్తున్నారు. సొంత ఇంటికోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న పేదలకు ప్రభుత్వం తీపికబురు అందించినట్లయింది. వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పది లక్షల మందికి సొంత ఇళ్లను సమకూర్చాలన్న ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉంది. . ఇందుకు అనుగుణంగా కేటగిరీలుగా విభజించి వాటిని పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో జరిపిన సర్వే ప్రకారం ఇప్పటి వరకూ ఆరు లక్షల మందికి సొంత ఇళ్లు కావాలని తేలింది. దీంతో వచ్చే ఏడాదికి ఆరు లక్షల మందికి సొంత ఇళ్లను అందించేలా ప్రణాళికలను రూపొందించారు. ఈ మేరకు అధికారులు పనులను ముమ్మరంపూర్తి చేశారు. ఇప్పటికే అనేక గృహాలు నిర్మాణానికి తుది దశకు చేరుకున్నాయి. మరికొన్నింటిలో చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి దసరా నాటికి పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అదే సమయంలో నిధులకు సంబంధించిన ఇబ్బందులు కూడా లేకపోవడంతో గృహ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

# పవర్ యత్నాలు...



విశాఖపట్టణం, ఆగస్టు 29, (న్యూస్ పల్స్) జనసేన మూడు రోజుల పండగకు కొనసాగుతోంది. విశాఖ నగరం ఇందుకు వేదిక అయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు విశాఖ నగరంలోనే ఉండనున్నారు. జనసేన హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన తర్వాత తొలిసారి ఇంత భారీ స్థాయిలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో పాటు పార్టీ శ్రేణులు, నేతల్లో నెలకొన్న నైరాశ్యం పారదోలేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ప్రయత్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులు ఈ సమావేశం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ఏం సందిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకునే ప్రయత్నం పవన్ కల్యాణ్ చేయనున్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో వాటి ప్రభావం ఎంత మేరకు ప్రజల్లో ఉందన్న అంచనాలకు కూడా ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. పార్టీ అంతర్గత విషయాలపై కూడా పవన్ కల్యాణ్ పార్టీ నేతలలో చర్చించనున్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతల మధ్య సఖ్యత, సమన్వయం, సహకారం గురించి అడిగి తెలుసుకోనున్నారు. పదవుల విషయాన్ని పక్కన పెడితే అధికారుల తీరు గురించి కూడా ఆరా తీయనున్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి పది మంది చొప్పున ముఖ్య నేతలతో కూడా పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. ముఖాముఖి నిర్వహించే ఈ కార్యక్రమంలో 25 పార్లమెంటు నియోజకవర్గాల నుంచి నేతలు పాల్గొంటారు. వారితో నియోజకవర్గాల్లో కూటమి పరిస్థితితో పాటు విపక్ష వైసీపీపై ఎలాంటి అభిప్రాయం ఉందన్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ తెలుసుకోనున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు, సూచనలు కూడా తీసుకుంటారు. అలాగే పార్టీ ఎమ్మెల్యేలతో జరిగే సమావేశాల్లో గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలు పెండింగ్ లో ఉన్నవాటిపై కూడా పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. ప్రధానమైన హామీల పరిష్కారానికి అవసరమైన నిధులు విడుదల చేయడానికి ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా పయనింప చేయడానికి పవన్ కల్యాణ్ ఈ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

# వరద నీటితో ఉరకలేస్తున్న గోదావరి

ఏలూరు,అఖండ గౌతమీ గోదావరి వరద నీటితో ఉరకలేస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఉపనదుల వరద నీరు గోదావరిలో చేరడంతో వరద నీటిమట్టం గంట గంటకూ పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం గురువారం సాయంత్రం 38.60 అడుగులుగా నమోదైంది. అక్కడ నీటి ప్రవాహం 7,45,596 క్యూసెక్కులు ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.  పెరిగి మొదటి ప్రమాద హెచ్చరికను దాటే అవకాశం ఉందని అంచనావేస్తున్నారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 38 అడుగులు దాటడంతో ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో పలు గ్రామాలు తిరిగి జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై వరద బాధిత గ్రామాలకు నిత్యావసరాలు పంపే చర్యలు చేపట్టింది. గోదావరి వరద పోలవరం ప్రాజక్టుకు చేరడంతో స్పిల్వే వద్ద ఎగువన 31.420 మీటర్లు, దిగువన 22.410 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఎగువ కాఫర్డాం వద్ద 31.950 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం వద్ద 22.00 మీటర్ల నీరు ఉంది. దీంతో స్పిల్వే గేట్లు తెరిచి 7,41,269 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి వరదతో కుకునూరు, వేలేరుపాడు మండలాలకే ప్రధానంగా ముప్పు పొంచి ఉంది.

# కుప్పంలో హిందల్కో

తిరుపతి, ఆగస్టు 29, అంతర్జాతీయ అల్యూమినియం తయారీ సంస్థ హిందల్కో ఆంధ్రప్రదేశ్‌లో అడుగిడుతోంది. హిందాల్కో ఇండస్ట్రీస్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పెట్టుబడిపెడుతోంది. రూ. 586 కోట్లతో ఒక అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్లాంట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం అల్యూమినియం ఉత్పత్తులను మాత్రమే కాదు, యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్‌ల ఛాసిస్ (బాడీ) లను ప్రత్యేకంగా తయారు చేస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా ధృవీకరించలేదు కానీ.. కుప్పంలో ప్లాంట్ ఏర్పాటు దాదాపు ఖరారు అయింది.కుప్పంలో ఉన్న పాత అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను కొనుగోలు చేసిన హిందల్కో అక్కడ తన కార్యకలాపాలు మొదలుపెడుతుంది. ఏపీ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీ పాలసీ 2025-30 కు అనుగునంగా ఈ సంస్థ ఏర్పాటవుతోంది. 2026 చివరి నాటికి నిర్మాణం పూర్తవుతుందని.. 2027 నుంచి కార్యకలాపాలు మొదలవుతాయని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా షుమారు 600 ఉద్యోగాల కల్పన జరుగుతుంది. బెంగళూరులోని ఫాక్స్‌కాన్ ఫెసిలిటీకి కుప్పం సమీపంలో ఉంటుంది. ఈ అనుకూలతను ఉపయోగించుకుని కుప్పంలో  యూనిట్ ప్రారంభం అవుతోంది.ఈ ప్రాజెక్ట్ కేవలం ఉద్యోగాల కల్పనకే పరిమితం కాదు. "మేక్ ఇన్ ఇండియా" మరియు "మేక్ ఫర్ ది వరల్డ్" అంటున్న భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఇది ఒక ముందడుగు.  ఇంతకు ముందు ఐఫోన్ విడిభాగాలను దిగుమతి చేసుకుని ఇక్కడ అసెంబ్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఆ ఫోన్లలో ఉపయోగించే చాసిస్‌ను ఇక్కడే తయారు చేస్తుండటం ఐఫోన్ మేకింగ్ ఇన్ ఇండియా డ్రీమ్‌లో కీలకమైన అంశం.ఆదిత్య బిర్లా గ్రూప్ లో ఒక ప్రముఖ సంస్థ అయిన హిందాల్కో అల్యూమినియం మరియు రాగి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది.. ఆటోమొబైల్స్, విమానాలు, ప్యాకేజింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాలకు ఈ సంస్థ కీలకమైన ఉత్పత్తులను అందిస్తుంది.యాపిల్ ఫోన్ల తయారీ యూనిట్‌ను ఏపీకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. తైవాన్‌కు చెందిన ఈ ఎలక్ట్రానిక్ కాంట్రాక్ట్ కంపెనీ భారత్‌లో విస్తరణకు ప్రణాళికలు వేసుకుంటోంది. ఇప్పటికే ఏపీలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. శ్రీ సిటీలో ఫాక్స్‌కాన్‌ను అసెంబ్లింగ్ యూనిట్ ఉంది. అప్పట్లో ఇక్కడ ఐఫోన్ టెస్టింగ్, అసెంబ్లింగ్ చేశారు. ఇంకా శ్రీపెరంబదూర్, బెంగళూరులో కూడా ఫాక్స్‌కాన్ ఫెసిలిటీస్ ఉన్నాయి. ఇటీవలనే యూపీలో యూనిట్ ప్రారంభించడానికి సన్నాహకాలు చేస్తున్నారు. అయితే వియత్నాం తరహాలో పెద్ద ఎత్తున మాన్యుఫాక్చరింగ్ చేసేందుకు ఫాక్స్‌కాన్ సిటీని నిర్మించాలని ఆ కంపెనీ యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం చాలా రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి.ఇప్పటికే కుప్పంలో వ్యవసాయాధారిత పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. హిందాల్కో అక్కడ అడుగుపెడితే.. మరిన్ని పరిశ్రమలు అక్కడకు రావడానికి ఆస్కారం ఉంది. ఈ మధ్యనే నెల్లూరు-బెంగళూరు హైవే నుంచి కుప్పంకు నాలుగు వరుసల రహదారి నిర్మించారు. బెంగళూరుకు అతి దగ్గరగా ఉండటంతో దీనిని పారిశ్రామిక కేంద్రంగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారు.

# పవర్ వాడేసుకుంటున్న మోషే రాజు...

విజయవాడ, ఆగస్టు 29, (న్యూస్ పల్స్) ఏపీలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. దూకుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయంగా కూడా అత్యంత బలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. కూటమి అంటేనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక నేత మాత్రం టిడిపి కూటమికి లెక్కచేయడం లేదు. డోంట్ కేర్ అంటూ తేల్చి చెబుతున్నారు. కూటమికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు సరి కదా.. ఏకంగా ప్రభుత్వాన్ని ఢీకొట్టేలా వ్యవహరిస్తున్నారు. పోనీ పవర్ ఫుల్ నాయకుడు అనుకుంటే అది కాదు. వైసిపి పట్ల అంత అభిమానం ఎందుకంటే.. జగన్ పిలిచి మరి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరా నేత? అంటే.. మండలి చైర్మన్ కొయ్య మోసేన్ రాజు.తాజాగా శాసనమండలి కార్యదర్శి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీ పదవి పొందిన జయ మంగళం వెంకటరమణ కొద్ది నెలల కిందట జనసేనలో చేరారు. వైసిపి ద్వారా తనకు వచ్చిన ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు. నెలల తరబడి పెండింగ్లో పెట్టారు. దీంతో జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శాసనమండలి కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది. దీంతో మండలి చైర్మన్ మోసేన్ రాజు వ్యవహార శైలి మరోసారి చర్చకు వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు సైతం బయటకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో జగన్ పేరు సైతం వినిపిస్తోంది. ఇటువంటి సమయంలో కూడా మండల చైర్మన్ మోసేన్ రాజు కఠినంగా వ్యవహరిస్తుండడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండడం మాత్రం చర్చకు దారితీస్తోంది.మండలి చైర్మన్ మోసేన్ రాజు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు మోసేన్ రాజు. 1987లో భీమవరం పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచారు. వరుసగా నాలుగుసార్లు కౌన్సిలర్ అయ్యారు. 2009లో కొవ్వూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో పశ్చిమగోదావరి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కానీ జగన్ పిలుపుమేరకు 2010లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉండి శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా వ్యవహరించారు. 2021 జూన్ 14న ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అదే ఏడాది నవంబర్లో మండలి చైర్మన్గా మోసేన్ రాజును నియమించారు జగన్మోహన్ రెడ్డి. ఏకంగా క్యాబినెట్ హోదా కల్పించారు. ఆ కృతజ్ఞతతోనే ఎన్ని రకాల ఒత్తిళ్లు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదు. ఆమోదించిన మరుక్షణం ఓ ఆరు ఎమ్మెల్సీ స్థానాలు టిడిపి కూటమి ఖాతాలో పడతాయి.ప్రస్తుతం మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత కొనసాగుతోంది. గత ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జాఖియా ఖానం, జయ మంగళం వెంకటరమణ వంటి వారు రాజీనామా చేశారు. కేవలం కూటమి ఖాతాల్లో ఎమ్మెల్సీ పదవులు పడేందుకే వీరంతా రాజీనామా బాట పట్టారు. అయితే దీనిని గ్రహించిన మండలి చైర్మన్ మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించడం లేదు. అందుకే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు శాసనమండలి కార్యదర్శికి నోటీసులు జారీచేసింది. దీనికైనా మూసేన్ రాజు స్పందిస్తారో? లేదో? చూడాలి.

# వచ్చేస్తున్న ఫ్యామిలీ కార్డులు

గుంటూరు, ఆగస్టు 29, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలను పట్టాలు ఎక్కించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డు మాదిరిగా.. ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయించారు. స్వయంగా ఆ విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం అని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు చంద్రబాబు. పాలనను గాడిలో పెడుతూనే.. సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చింది మొదలు సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచి.. తనకంటూ ఒక కొత్త ముద్రను చాటుకున్నారు చంద్రబాబు. గతానికి భిన్నంగా వ్యవహరించారు. మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ఏకకాలంలో నాలుగు వేల రూపాయలకు పెంచి చూపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అసలు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ దానిని సుసాధ్యం చేసి చూపించారు చంద్రబాబు.చంద్రబాబు ట్రాక్ రికార్డును చూసుకుంటే పాలనాపరంగా ముద్ర చాటుకున్నారే తప్ప సంక్షేమ పథకాల విషయంలో.. పెద్దగా ప్రభావం చూపింది తక్కువ. కానీ 2019, 2024 మధ్య జరిగిన పరిణామాలు ఆయనలో మార్పుకు కారణమయ్యాయి. ప్రజలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు అర్థమైంది. అందుకే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకే ఈ తరహా హామీలు ఇచ్చారని అంతా భావించారు. చివరకు సొంత పార్టీ శ్రేణులతో పాటు కూటమి పార్టీల శ్రేణులు కూడా అలానే భావించాయి. కానీ అనూహ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు చంద్రబాబు. ముఖ్యంగా పింఛన్ మొత్తాన్ని 3,000 నుంచి 4 వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. అంతకుముందు జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుకుంటూ పోతూ.. మూడు వేల రూపాయలకు చేరుకున్నారే తప్ప.. ఏకకాలంలో పెంచలేకపోయారు. కానీ చంద్రబాబు మాత్రం మూడు వేల రూపాయల నుంచి ఏకకాలంలో 4వేల రూపాయలకు పెంచారు. మూడు నెలల బకాయిని సైతం అందించారు. అంతటితో చంద్రబాబు సంక్షేమం ఆగలేదు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆపై అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటి పథకాలను అమలు చేశారు.అయితే చంద్రబాబు అమలు చేసిన పథకాల విషయంలో ప్రత్యర్థులు విరుద్ధంగా ప్రచారం చేశారు. ప్రధాన పథకాలను విస్మరించి.. తక్కువ ఖర్చుతో కూడిన పథకాలను మాత్రమే అమలు చేశారని ఆరోపణలు చేశారు. అందుకే చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధానమైన పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల చొప్పున సాయం అందించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి కేంద్రం అమలు చేసిన పీఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలు అందించగలిగారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సైతం మొదలుపెట్టారు. ఏకకాలంలో 5 ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. తద్వారా సూపర్ సిక్స్ పథకాల్లో దాదాపు అన్ని పథకాలను అమలు చేశారు. ఇప్పుడు రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులు కింద మార్చి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇన్ని చేసిన చంద్రబాబు.. వారు గుర్తించే విధంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఎంత వర్తించిందో తెలియజెప్పే విధంగా ఫ్యామిలీ కార్డ్ అందించాలని నిర్ణయించారు. ఒకవైపు అభివృద్ధి.. మంచి పాలన అందించి.. ఇప్పుడు ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రతి కుటుంబం ఎంత లబ్ధి పొందిందో.. వారికి తెలియజెప్పే విధంగా తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# సుగాలి ఇష్యూ లిట్మస్ టెస్ట్....

కర్నూలు, ఆగస్గు 29, సోషల్ మీడియా హోరెత్తుతోంది. పవన్ న్యాయం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.. 'సుగాలి ప్రీతి' తల్లి ఆమరణ దీక్షకు రెడీ కావడంతో అన్నీ వేళ్లు పవన్ కళ్యాణ్ వైపే చూపిస్తున్నాయి. గత ఎన్నికల వేళ ఏ వివాదాన్ని అయితే తీసుకొని రాజకీయంగా మైలేజ్ పొందిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఇప్పుడే అదే ఆయన మెడకు చుట్టుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుగాలి ప్రీతి కేసు మరోసారి కీలక చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.గత ఎన్నికల సమయంలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, సుగాలి ప్రీతి తల్లికి 'తొలి సంతకం సుగాలి ప్రీతి కేసుపైనే ఉంటుంది' అని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అయితే, డిప్యూటీ సీఎం అయ్యి 14 నెలలు దాటినా, ఈ హామీ నెరవేరకపోవడం గమనార్హం. ప్రస్తుతం సుగాలి ప్రీతి తల్లి జనసేన రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధమవడం పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికే పెద్ద సవాలుగా మారింది.ఒక రాజకీయ నాయకుడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, అది వారి విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పవన్ కళ్యాణ్ స్వయంగా లేవనెత్తిన ఈ సున్నితమైన అంశంపై ఇప్పుడు మౌనం వహించడం, 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాడుకున్నారు, అధికారంలోకి వచ్చాక మర్చిపోయారు' అనే అపోహలను బలపరుస్తోంది. ఈ వ్యాఖ్య సుగాలి ప్రీతి తల్లి నుండి రావడం ఆయనకు మరింత ఇబ్బందికరంగా మారింది.జనసేన-టీడీపీ కూటమి అధికారంలో ఉన్నందున, పవన్ కళ్యాణ్ మౌనం కేవలం ఆయన వ్యక్తిగత ప్రతిష్టనే కాకుండా, మొత్తం కూటమి యొక్క ఇమేజ్‌ను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల్లో నమ్మకాన్ని నిలుపుకోవాలంటే, నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.సుగాలి ప్రీతి తల్లి ఉద్యమం మరింత ఉధృతమైతే, మీడియా, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తాయి. అప్పుడు పవన్ కళ్యాణ్ 'హామీలు ఇచ్చి నెరవేర్చని నాయకుడు' అనే ముద్ర నుండి బయటపడటం చాలా కష్టమవుతుంది. ఇది భవిష్యత్ ఎన్నికలలో జనసేన ? కూటమికి నష్టం కలిగించవచ్చు.మొత్తంమీద, సుగాలి ప్రీతి కేసు పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికి ఒక లిట్మస్ టెస్ట్. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, ఆయన విశ్వసనీయత దెబ్బతినడం ఖాయం. ఈ సమస్యపై తక్షణమే స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే, ఆయన రాజకీయ భవిష్యత్తుకు డ్యామేజ్ తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. లక్ష్మీ గార్డెన్ లో రాజు నాయక్, పార్వతి దంపతులు నివసించేవారు. వీరి కుమార్తె సుగాలి ప్రీతి భాయి కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదివేందుకు చేరింది. అక్కడ చదువుతుండగానే 2017 ఆగస్టు 19న ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయినట్లు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించింది.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం ఆగష్టు 30 2025

## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా

### - పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ
### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ,ఆగస్టు 29, )సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోపు తెలియజే యాలని, 31 వరకు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఈ నెల 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ లో జాతీయ క్రీడా దినోత్సవం

### .--సీనియర్ క్రీడాకారుడు చంద్రపాల్ కు సన్మానం.

గోదావరిఖని ఆగస్టు 29, ( )హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కల్యాణ్ నగర్ లోని శ్రీ యాపిల్ కిడ్స్ స్కూల్ లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ హాకీ క్రీడాకారుడు పోతుల చంద్రపాల్ ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు డాక్టర్ బాల్ త్రో పోటీ నిర్వహించి ముఖ్యఅతిథి చంద్రపాల్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ పిల్లలు క్రీడా మైదానాల్లో కనబడడం లేదని, విద్యార్థులు స్కూల్ తర్వాత తప్పకుండా తమకు వచ్చిన, నచ్చిన ఆటలు ఆడాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం క్రీడలపై ఆసక్తితో నూతనంగా క్రీడా ఉపాధ్యాయుడిని నియమించుకోవడం అభినందించదగిన విషయమన్నారు. అది పిల్లలలో క్రీడాసక్తిని పెంచుతుందని, తద్వారా విద్యార్థులు క్రీడలలో రాణించడానికి దోహదం చేస్తుందని, వారు ఉన్నతస్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ గాలి సునీత మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉన్నతస్థాయి స్థానిక క్రీడాకారులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులను నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా తయారు చేస్తామని, అందుకు సీనియర్ క్రీడాకారులు తమకు సహకరించాలనికోరారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నియమితులైన క్రీడా ఉపాధ్యాయుడు సుదేశ్ కుమార్ ను సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.అరుణ, అకాడమిక్ హెడ్ ఫర్జాన, ఉపాధ్యాయులు దివ్యజ్యోతి, మౌనిక, స్రవంతి, క్షేమ, శర్మ, నిరీక్షణ న్యూస్ ప్రతినిధి శాంతి నిరీక్షణతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఆగస్టు 29,కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. శ్రీకర్ దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం విద్యార్థులు ఆకట్టుకునే స్పోర్ట్స్ టార్చ్, వ్యాయామ కసరత్తులు, యోగా, పిరమిడ్ ప్రదర్శనలు చేసి క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, క్రీడల ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు చేసి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకర్ విద్యార్థుల్లో క్రీడలు క్రమశిక్షణ, సహనాన్ని పెంపొందిస్తాయని, ఆటల ద్వారా టీమ్ స్పిరిట్, నాయకత్వ లక్షణాలు వస్తాయని పేర్కొన్నారు. “మేజర్ ధ్యాన్‌చంద్ మన దేశానికి హాకీలో ఎన్నో విజయాలు సాధించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడల్లో రాణించాలి”అని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, పి.ఇ.టి. జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, అశోక్ తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 1 కోటి 97.50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్.

గోదావరిఖని : రామగుండం నియోజకవర్గం లో శుక్రవారం నాడు 1 కోటి 97.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నారు. ఈ పనులు ఎన్ టి పి సి ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కృష్ణనగర్, శ్రీనగర్ కాలనీ, మల్లాపూర్ ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో చేపట్టబడుతున్నాయి. ఈ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ:రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి?సంక్షేమాలను సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గంలో విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.రామగుండం నియోజకవర్గంలో ?300 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, త్రాగునీటి అభివృద్ధి పనులు చేపడుతున్నాం.రామగుండంలో 1ీ800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

## బ్యారేజీలతోనే పొలాలు మునుగుతున్నాయనటోళ్లు జవాబు చెప్పాలే

### -పార్వతీ గేట్లు దించకున్నా పోటుకమ్మిపొలాలు మునిగినయ్
### -రైతులు ఎదుగబోతున్నారనే కుట్రతోనే ఎమ్మెల్యే కుట్రలు
### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ,బ్యారేజీలు వృదా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు నీట మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.శుక్రవారం మంథని గోదావరినది వరద ప్రవాహాన్ని, మునిగిన పంటలను పుట్ట మధు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల పొలాలే మునిగిపోయాయని అన్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టును నిర్వీర్యంచేసి ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పారదర్శకంగా కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంటే మంథని ఎమ్మెల్యే కళ్లు మండిపోతున్నాయని దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే ఇక్కడ పుట్టలేదని,పెరుగలేదని, ఈ ప్రాంతంతో సంబంధం లేకపోవడం మూలంగానే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండలమడుగుతో తనకు నాలుగు ఎకరాల భూమి ఉండేదని, గోదావరి పోటు కమ్మి అండుపెట్టితే ఆ అండుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అండుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆంధ్రా ప్రాంతంలో రైతులు మూడు పంటలు పండిస్తారంటే చూడలేదని, తూర్పు పశ్చమ గోదావరి జిల్లాల్లో తరహాలో మూడు పంటలు పండించేలా ఎదుగుతున్నారనే మంథని ఎమ్మెల్యే కక్ష్యకట్టి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నాడని అన్నారు. ఆనాడు ఈ ప్రాంతా రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణించేలా చేశాడని గుర్తు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తకుండా బరాజ్‌ల గేట్లు దించి రైతులకు సాగునీరు అందించేలా మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పేరు, కేసీఆర్ పేరు నియోజకవర్గంలో చిరకాలం ఉంటుందనే కక్ష్యతోనే మంథని ఎమ్మెల్యే కుట్రలు చేస్తున్నా డని ఆయన ఆరోపించారు. 40ఏండ్లు మీ కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలు ఏకదాటిగా అవకాశం ఇస్తే ప్రాజెక్టులు వృదా, ఈ ప్రాజెక్టులతోనే పంటలు మునిగిపోతాయని మంథని ఎమ్మెల్యే అనడం ఆయన అవివేకానికి నిదర్శన మని, మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయకపోయినా ఈప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులైనా ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. మంథని నియోజక వర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులుయెగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, పోలు కనకరా జు, కనవేన శ్రీనివాస్ యాదవ్, పుప్పాల తిరుపతి, గొబ్బూరి వంశీ, ఎస్ కే యాకూబ్, వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, బోనాల నరేందర్, జావేద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నకిలీ పాస్ పుస్తకాల గుట్టురట్టు.. ముగ్గురు అరెస్టు

కురవి, ఆగస్టు 29: నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేసి వివిధ బ్యాంకుల్లో రూ.16,90,000 విలువగల రుణాలు ఇప్పించిన గుట్టును కురవి పోలీసులు రట్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు వివరాలను



వెల్లడించారు. కురవి మండలం నేరడ శివారు ఎల్కచెట్టు తండా జీపీ పరిధిలోని మంచ్యా తండాకు చెందిన మూడ్ బాలాజీ, మహబూబాబాద్ మండలం అమన్ గల్ శివారు కస్నా తండాకు చెందిన బానోత్ హరికిషన్, జాఫర్‌గడ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన బానోత్ వర్ధన్ ముగ్గురు కలిసి వివిధ మండలాల్లోని కొంతమంది రైతులకు మభ్య పెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం అని, దానికి ఖర్చు అవుతుందని చెప్పి వారు ఒక్కో పాస్ బుక్ కి రూ.10వేలు వసూళ్లు చేశారు.నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి వివిధ బ్యాంకుల్లో ముగ్గురికి లోన్ రూ.16,90,000 విలువ గల లోన్స్ ఇప్పించారు. అలాగే మరల కొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి వీటికి నకిలీ 1బీ, ఈసీ లు తయారు చేయడానికి కురవికి వచ్చిన సమయంలో వీరిని పట్టుకున్నామన్నారు. ఈ కేసుతో సంబంధం ఉందని భావిస్తున్న కొంతమంది పరారీ లో వున్నారని వివరించారు. సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య, సీసీఎస్ సీఐ హత్తిరామ్, కురవి ఎస్ గండ్రాతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటిఫుల్ ప్రధానికి బిగ్ షాక్..

### షినవత్రాను తొలగిస్తూ కోర్టు తీర్పు

థాయ్‌ల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా కు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది.ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను ‘అంకుల్’ అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా.. తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది.దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు.. కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారని చెప్పడానికి తగిన ఆధారాలున్నాయని పేర్కొన్నది. ప్రధానమంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది. పదవి నుంచి తొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా షినవత్రా నిలిచారు.నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో.. మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె అయిన పెటంగటార్న్ షినవత్రా నూతన ప్రధానిగా గతేడాది ఆగస్టులో బాధ్యతలు చేపట్టారు. 37 ఏళ్ల వయస్సులో ప్రధాని అయిన ఆమె.. దేశంలో ప్రధాని పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు. రెండో మహిళా ప్రధానిగా కూడా చరిత్ర సృష్టించారు. అంతేకాదు, అందం, ఫ్యాషన్స్‌లోనూ స్టైల్ ఐకాన్‌గా, బ్యూటిఫుల్ పీఎంగా నెట్టింట విశేష ఆదరణ సొంతం చేసుకున్నారు. అయితే, ఓ ఫోన్ కాల్ ఆమె కొంప ముంచింది. పదవి చేపట్టిన ఏడాదికే దిగిపోవాల్సి వచ్చింది.



## శుక్రవారం సభలతో మహిళల్లో చైతన్యం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ,ఆగస్టు 29, ప్రతి పల్లెలో శుక్రవారం సభలు నిర్వహించి మహిళా సంక్షేమంపై అవగాహన కల్పించడం ద్వారా మహిళల్లో చైతన్యం నిండుతోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో చిన్న చిన్న వేదికలు ఏర్పాటు చేసి శుక్రవారం సభ ప్రారంభించామని తెలిపారు. ఈ సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతుందని వివరించారు. మహిళలకు చదువు కూడా ఎంతో అవసరమని, చదువు ఆపేసిన మహిళ 10వ తరగతి ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. తద్వారా తమ పిల్లల క్రమశిక్షణకు మార్గదర్శకం చేయవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అక్కడ అన్ని వసతులు ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన మహిళకు చీర బహుకరించారు. ఈ సందర్భంగా కూరగాయలతో చేసిన పోషణ విఘ్నేషునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు కారణం పేదరికమే : డాక్టర్ అశోక్



కురవి, ఆగస్టు 29 : తరాల మధ్య పేదరికం కొనసాగించడంలో బాల్య వివాహాలే ప్రధాన కారణమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి పోలీసు స్టేషన్ ఆవరణలో బాల్యవివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకముందు అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండకముందు అబ్బాయికి వివాహం జరపడం చట్టరీత్యా నేరమని, ఎంతటి వారినైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.చిన్న వయసులో పెళ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని, అదే విధంగా తరాల మధ్య పేదరికం కొనసాగుతుందని, మహిళలు అట్టడుగు స్థాయిలోనే మిగిలిపోతున్నారని వివరించారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబ బాధ్యతలు వ్యక్తిగతంగా, సమాజపరంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా కురవి ఎస్ఐ గుండ్రాతి సతీష్ మాట్లాడుతూ.. శిశు మరణాలు, పురిటి మరణాలకు ప్రధాన కారణం బాల్యవివాహాలేనని గుర్తుచేశారు. బాల్య వివాహాలు అడ్డుకోవడం సమాజంలో అందరి బాధ్యత అన్నారు. సదస్సులో పోస్టర్లు ఆవిష్కరించి, పాల్గొన్న వారితో బాల్యవివాహాలు చేయనివ్వమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బత్తుల వెంకటయ్య, ఉమెన్ కానిస్టేబుళ్లు అనిత, మాధవి, స్థానికులు గిరి, హుస్సేన్, లక్ష్మణ్, కోటేశ్వర తదితరులు పాల్గొన్నారు.దితరులు పాల్గొన్నారు.

## అధికారులపై తిరగబడ్డ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు

### ఉద్రిక్తత.. తోపులాటలో సొమ్మసిల్లిపోయిన మహిళా రైతు

నారాయణపేట ఆగస్టు 29 జిల్లా కొడంగల్–నారాయణపేట ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు అధికారులపై తిరగబడ్డారు . దీంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తోపులాటలో మహిళా రైతు సొమ్మసిల్లిపోవడంతో ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు సర్వే చేయడానికి అధికారులు రావడంతో రైతులంతా ఏకమై అధికారులను అడ్డుకున్నారు.విషయం తెలుసుకున్న పైఅధికారులు వందల మంది పోలీసులను అక్కడికి పంపించడంతో పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. బాపనగుట్ట రైతులతో పాటు మహిళ రైతులు కూడా వచ్చి రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సమయంలో గ్రామంలో మల్లమ్మ అనే మహిళ రైతు స్పృహతప్పి పడిపోవడంతో ఆమెను ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. భీమప్ప అనే రైతు సర్వే కోసం వచ్చిన అధికారి కాళ్లు మొక్కుతా సార్.. మాకు చాలినంత డబ్బులు ఇస్తామని చెప్పిన తర్వాతనే సర్వే చేయాలని కాళ్లపై పడి వేడుకున్నాడు.ఉదయం 6 గంటలకు ప్రారంభమైన రాస్తారోకో పది గంటల వరకు కొనసాగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన విధానం ప్రకారమే చేస్తున్నామని ఇప్పటికే డబ్బులు వచ్చిన రైతులకు కూడా ప్రభుత్వం పెంచి ఇస్తే అది కూడా మిగతా రైతులు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ మోగులప్ప మాట్లాడుతూ రైతుకు సరైన ధర నిర్ణయించిన తరువాతనే సర్వే చేపట్టాలని కోరడంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## జల దిగ్బంధం లో బోధన్ నియోజకవర్గం

నిజామాబాద్,బోధన్ నియోజకవర్గం జల దిగ్బంధంలో చిక్కుకుంది. సాలురా మండలం ఖాజాపూర్, మందర్నా, హున్సాగ్రామాలు జలమయమయ్యాయి. ఇళ్ల చుట్టూ నీళ్ళు చేరడం తో అధికారులు అలెర్ట్ అయ్యారు. గ్రామాలను ఖాళీ చేయించారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. మూడు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసారు.




# శ్రీశాంత్‌ను చెంపదెబ్బ కొట్టిన హర్భజన్.. 18 ఏళ్ల క్రితం నాటి వీడియో రిలీజ్ చేసిన లలిత్ మోదీ

ముంబై : బౌలర్ శ్రీశాంత్‌ను మరో బౌలర్ హర్భజన్ చెంపదెబ్బ కొట్టిన విషయం గుర్తుందా? 2008లో నిర్వహించిన తొలి ఐపీఎల్‌లో ఈ ఘటన జరిగింది. ఐపీఎల్ చరిత్రలో ఇదో మరుపురాని చేదు ఘటన. ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్న స్పిన్నర్ హర్భజన్ సింగ్.. మ్యాచ్ ముగిసిన తర్వాత పంజాబీ బౌలర్ శ్రీశాంత్‌ను చెంపదెబ్బ కొట్టాడు. ఈ ఘటన జరిగిన 18 ఏళ్లు అవుతోంది. ఇద్దరు ప్లేయర్ల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారి తీసిన ఆ ఘటనకు చెందిన ఒరిజినల్ వీడియోను లలిత్ మోదీరిలీజ్ చేశారు. అప్పట్లో ఐపీఎల్ చైర్మెన్‌గా లలిత్ మోదీ వ్యవహరించిన విషయం తెలిసిందే.బియాండ్23 క్రికెట్ పోడ్‌కాస్ట్ తరపున ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లలిత్ మోదీ ఆ చెంపదెబ్బ ఘటన గురించి ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఆ నాటి ఘటనకు చెందిన వీడియోను షేర్ చేశారు. వాస్తవానికి ఈ ఘటన జరిగినట్లు అందరికీ తెలిసినా, దానికి సంబంధించిన వీడియో ఫూటేజ్ మాత్రం ఎవరికీ అందుబాటులో లేదు. కేవలం లలిత్ మోదీ వద్ద మాత్రమే ఆ ఫూటేజ్ ఉంది. మ్యాచ్ ముగిసిన తర్వాత కెమెరాలు అన్నీ ఆఫ్ అయ్యాయని, కానీ తన సెక్యూర్టీ కెమెరా ఆన్‌లో ఉండడం వల్ల ఆ ఘటన చిక్కినట్లు లలిత్ మోదీ తెలిపారు. 18 ఏళ్లుగా ఈ వీడియోను దాచిపెట్టినట్లు ఆయన చెప్పారు.శ్రీశాంత్‌ను కొట్టిన అంశంపై ఇటీవల భజ్జీ క్షమాపణలు చెప్పారు. నిజానికి అనేక సందర్భాల్లో ఆ ఘటనను గుర్తు చేస్తూ అతను సారీ చెప్పాడు. ఒకవేళ తనకు అవకాశం వస్తే, తన కెరీర్ జ్ఞాపకాల నుంచి ఆ ఘటనను తొలగించనున్నట్లు హర్భజన్ పేర్కొన్నాడు. బౌలర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన జీవితంలో మార్చాలనుకుంటున్న ఘటన అదొక్కటే అని, శ్రీశాంత్‌తో జరిగిన ఘర్షణను తొలగించాలనుకుంటున్నట్లు చెప్పాడు. అలా చేసి ఉండాల్సింది కాదు అని, కానీ ఇప్పటికే 200 సార్లు క్షమాపణలు చెప్పినట్లు తెలిపారు. తనకు దొరికిన ప్రతి సందర్భంలోనూ సారీ చెప్పినట్లు వెల్లడించాడు. నిజానికి అది తన పొరపాటే అని అన్నారు.ఆ ఘటన జరిగిన చాన్నాళ్ల తర్వాత కూడా అది తనను బాధించినట్లు చెప్పాడు. శ్రీశాంత్ కూతుర్ని కలిసిన సందర్భంలో ఆమెతో ప్రేమగా మాట్లాడుతుంటే, ఆ అమ్మాయి తనతో మాట్లాడేందుకు ఇష్టంగా లేనట్లు చెప్పిందన్నాడు. నువ్వు మా నాన్నను కొట్టావని పేర్కొన్నదన్నాడు. ఆ చిన్నారి మాటలు తనను గుండెను లాగేశాయని, తన కండ్లల్లో నీళ్లు తిరిగినట్లు భజ్జీ చెప్పాడు. బహుశా ఆ చిన్నారి తన గురించి తప్పుగా భావిస్తుందేమో అని అన్నాడు. నాన్నను కొట్టిన వ్యక్తిలా తనను చూస్తోందని, అందుకే అతని కూతురికి క్షమాపణలు చెప్పినట్లు భజ్జీ ఆ ఇంటర్వ్యూలో చెప్పాడు.




# గిల్, సూర్య కాదు.. ఆ ముగ్గురే టీమిండియా మ్యాచ్ విన్నర్లు: సెహ్వాగ్

ఆసియా కప్ 2025లో భారత్‌ను గెలిపించేది అభిషేక్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీలేనని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ జోస్యం చెప్పాడు. ఈ ముగ్గురే మ్యాచ్ విన్నర్లు అని తెలిపాడు. వీరి ప్రదర్శనే భారత విజయవకాశాలను ప్రభావితం చేయనుందని అభిప్రాయపడ్డాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ 2025 ప్రారంభం కానుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత్ బరిలోకి దిగుతోంది.ఈ టోర్నీ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ఎంపిక చేయగా.. శుభ్‌మన్ గిల్, బుమ్రా రీఎంట్రీ ఇచ్చారు. శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం దక్కలేదు. ఈ జట్టు ఎంపికపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. శుభ్‌మన్ గిల్ కోసం శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టడం సరికాదని మాజీ క్రికెటర్లు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఈ జట్టు గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోనీ స్పోర్ట్స్‌తో మాట్లాడిన సెహ్వాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్‌లో టీమిండియా గేమ్ ఛేంజర్స్ అభిషేక్ శర్మ, బుమ్రా, వరుణ్ చక్రవర్తి అని చెప్పాడు.'నా అంచనా ప్రకారం ఆసియా కప్‌లో అభిషేక్ శర్మ గేమ్‌ఛేంజర్‌గా నిలుస్తాడు. బుమ్రా ఎప్పటికీ గేమ్ ఛేంజరే. మిస్టరీ బౌలింగ్‌తో వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీలోనే ప్రభావం చూపాడు. టీ20 ఫార్మాట్‌లోనూ అదే స్థాయిలో రాణించగలడు. ఈ ముగ్గురే తమ ప్రదర్శనతో టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారు.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.టీ20 ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరి సారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఆ తర్వాత అతను పరిమిత ఓవర్ల క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. వెన్ను గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌తో ఇటీవల ముగిసిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లోనూ మూడు మ్యాచ్‌లే ఆడాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని మూడు మ్యాచ్‌లకే పరిమితం చేశారు. ఐపీఎల్ 2025లో 12 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా 6.67 ఎకానమితో 12 వికెట్లు తీసాడు.ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. గతేడాది జింబాబ్వేతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. ఐపీఎల్‌లోనూ భారీ ఇన్నింగ్స్‌లు ఆడాడు. రెండేళ్ల తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన వరుణ్ చక్రవర్తి దుమ్మురేపుతున్నాడు. బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి.. ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనూ సత్తా చాటి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్నాడు. ఇప్పటి వరకు 18 టీ20లు ఆడిన వరుణ్ చక్రవర్తి 7.02 ఎకానమితో 33 వికెట్లు పడగొట్టాడు.



# పాక్ కెప్టెన్‌కు ఘోర అవమానం

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందే పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాకు ఘోర అవమానం ఎదురైంది. ఈ టోర్నీ కోసం సన్నాహకంగా పాకిస్థాన్ జట్టు యూఏఈ వేదికగా అఫ్గానిస్థాన్, శ్రీలకంతో ముక్కోణపు టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం మూడు జట్లు ఇప్పటికే యూఏఈకి చేరుకున్నాయి. తాజాగా జరిగిన మీడియా సమావేశంలో మూడు జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా తీవ్ర ఇబ్బందికి గురయ్యాడు. ఎక్కడికి వెళ్లినా తమను వదలరా? అంటూ ఫేస్ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.ముక్కోణపు సిరీస్ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అఫ్గాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌తో పాటు సల్మాన్ అఘా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఓ రిపోర్టర్..'ఆసియాలో రెండో అత్యుత్తమ జట్టు అఫ్గానిస్థాన్ గత ప్రపంచకప్‌లో అద్భుతంగా ఆడింది. ఈసారి ఆసియా కప్ కోసం ఎలా సన్నద్ధమవుతున్నారు.'అని ప్రశ్నించాడు. దాంతో పక్కనే ఉన్న సల్మాన్ అగా షాక్‌కు గురయ్యాడు. ఎందుకంటే ఆసియాలోనే అఫ్గాన్ రెండో జట్టు అనడం అతన్ని ఇబ్బందికి గురి చేసింది. ఒకప్పుడు పాకిస్థాన్ జట్టుకు ప్రత్యేకమైన గౌరవం ఉండేది. కానీ, ఈ సారి బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్ లేకపోవడం, వరుస పరాజయాలతో చతికిల పడటంతో ఆ జట్టును ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. ఆసియాలో అఫ్గాన్ రెండో జట్టు అయితే పాకిస్థాన్ మూడో జట్టా? అంటూ నెటిజన్లు సెటైర్లు పేల్చుతున్నారు. పాపం పాక్ కెప్టెన్‌కు ఘోర అవమానం అంటూ కామెంట్ చేస్తున్నారు.సెప్టెంబర్ 9న ఆసియా కప్ 2025కు తెరలేవనుండగా.. సెప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లు మెరుగైన ప్రదర్శన చేస్తే.. సూపర్-4తో పాటు ఫైనల్‌తో సహా మొత్తం మూడు సార్లు తలపడే ఛాన్స్ ఉంది. మరోవైపు భారత్-పాక్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో అమయాక భారత ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, అందుకు కారణమైన పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడటం ఏంటని కొందరు నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ మ్యాచ్‌ను చూడవద్దని, బహిష్కరించాలని పిలుపునిస్తున్నారు.




# జూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్లో.. నీరజ్ చోప్రాకు రెండో స్థానం



జూరిచ్: ప్రపంచ చాంపియన్, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జూరిచ్‌లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్లో రెండో స్థానంలో నిలిచాడు. 85.01 మీటర్లు జావెలిన్‌ను విసిరాడు. అయితే జర్మనీ త్రోయర్ జులియన్ వెబర్ ఆ టోర్నీలో టాప్ ప్లేస్ కొట్టేశాడు. అతను తన జావెలిన్‌ను 91.51 మీటర్ల దూరం విసిరాడు. రెండో ప్రయత్నంలోనే అతను ఆ మార్క్ దాటేశాడు. తొలి రెండు ప్రయత్నాల్లోనూ వెబర్ 91 ప్లస్ మీటర్ల దూరానికి జావెలిన్‌ను విసిరాడు.జూరిచ్‌లో నీరజ్ పర్ఫార్మెన్స్ సరిగా సాగలేదు. ఆరంభంలో రెండు సార్లు 80 మీటర్ల దూరం వరకే తన త్రో వేశాడు. ఆ తర్వాత మూడు సార్లు ఫౌల్స్ తో నిరాశకు గురి చేశాడు. అయితే చివరి ప్రయత్నంలో అతను 85 మీటర్ల దూరం విసిరి ఊపిరి పీల్చుకున్నాడు. వరుసగా 26 టోర్నీల్లో నీరజ్ చోప్రా తొలి రెండు స్థానాల్లో నిలవడం గమనార్హం.2012 లండన్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించిన ట్రినిడాడ్ టొబాగో త్రోయర్ కేషార్న్ వాల్కాట్ 84.95 మీటర్లు విసిరి మూడవ స్థానంలో నిలిచాడు.

# ఆ సీఎస్‌కే పేసర్‌పై కన్నేసిన ముంబై ఇండియన్స్!



ఐపీఎల్ 2026 సీజన్‌కు ఫ్రాంచైజీలు సమాయత్తమవుతున్నాయి. ఆటగాళ్ల ట్రేడింగ్ విండో ఓపెన్ కావడంతో తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం సహచర ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ కోసం చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తీవ్రంగా ప్రయత్నించిందని వార్తలు వచ్చాయి. సంజూను వదులుకునేందుకు సిద్దమైన రాజస్థాన్ రాయల్స్.. అతనికి బదులుగా రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, మతీష పతీరణల్లో ఇద్దర్ని ఇవ్వాలని కోరిందంట. అందుకు సీఎస్‌కే అంగీకరించకపోవడం ఈ డీల్ కుదరలేదని ఆ జట్టు వర్గాలు పేర్కొన్నాయి.తాజాగా మరో వార్త వెలుగులోకి వచ్చింది. సీఎస్‌కే పేసర్ ఖలీల్ అహ్మద్ కోసం ముంబై ఇండియన్స్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ట్రేడింగ్ డీల్ ద్వారా ఖలీల్ అహ్మద్‌ను తమకు ఇవ్వాలని సీఎస్‌కే ఫ్రాంచైజీని ముంబై కోరిందంట. అతనికి బదులుగా దీపక్ చాహర్‌ను ఇస్తామనే ఆఫర్ కూడా ఇచ్చిందంట. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఖలీల్ అహ్మద్ 14 మ్యాచ్‌లు ఆడి 15 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా పవర్ ప్లేలో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. మరోవైపు ముంబై తరఫున దీపక్ చాహర్ 14 మ్యాచ్‌ల్లో 11 వికెట్లే తీసాడు.దీపక్ చాహర్.. సీఎస్‌కే తరఫున సుదీర్ఘ కాలం ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలోనూ అతని కోసం సీఎస్‌కే బాగా ప్రయత్నించింది. ఈ క్రమంలోనే ఖలీల్ అహ్మద్ కోసం దీపక్‌ను వదులుకుంటామని ముంబై ఇండియన్స్ ఆఫర్ ఇచ్చిందంట. ఈ ఆఫర్‌ను సీఎస్‌కే స్వీకరిస్తుందా? తిరస్కరిస్తుందా? అనేది చూడాలి. దీపక్ చాహర్ వయసు 33 ఏళ్లు కాగా.. ఖలీల్ అహ్మద్‌కు 27 ఏళ్లు. అంతేకాకుండా దీపక్ చాహర్ తరుచూ ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటాడు. ఈ క్రమంలోనే ఈ డీల్‌కు అంగీకరించవద్దని సీఎస్‌కే ఫ్యాన్స్ కోరుతున్నారు.ఈ ఏడాది డిసెంబర్‌లో ఐపీఎల్ 2026 మినీ వేలం జరిగే అవకాశం ఉంది. అంతకు నెల రోజుల ముందే ఫ్రాంచైజీలు తమ రిలీజ్, రిటైన్ లిస్ట్‌లు ప్రకటించనున్నాయి. రిటెన్షన్ ప్రక్రియ మొదలయ్యే వరకు ఆటగాళ్ల ట్రేడింగ్ విండో ఓపెన్ అయ్యి ఉంటుంది. ఆ తర్వాత వేలం ముగిసిన తర్వాత మరోసారి ఈ విండో ఓపెన్ అవుతుంది.

# దుమ్మురేపిన సింధు.. టైటిల్ దిశగా తెలుగు తేజం!

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్, మాజీ ఛాంపియన్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. గత కొన్ని నెలలుగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడిన సింధు.. ప్రతిష్టాత్మక టోర్నీలో అద్వితీయమైన ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-19, 21-15 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్, చైనా షట్లర్ వాంగ్ జి యిపై విజయం సాధించింది.48 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో పూర్తి ఆధిపత్యం చెలాయించిన సింధు వరుస గేమ్‌లను కైవసం చేసుకుంది.ఈ గెలుపుతో వాంగ్‌పై తన ముఖా ముఖి రికార్డ్‌ను 3-2తో మెరుగుపరుచుకుంది. తొలి గేమ్‌లో ప్రత్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైనా.. సింధు తన అనుభవంతో గేమ్ పాయింట్ సాధించింది.శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్లో ఇండోనేషియా ప్లేయర్ పుత్రి కుసుమవర్ధనితో సింధు తలపడనుంది. 38వ ర్యాంకర్ అయిన పుత్రి కుసమవర్దనితో 12వ ర్యాంకర్ పీవీ సింధు ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడి గెలిచింది. గతేడాది జరిగిన ఉబెర్ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో సింధు 21-15, 21-17 తేడాతో పుత్రి కుసుమ వర్ధానిపై విజయం సాధించింది. ఈ రికార్డ్ ప్రకారం సింధు సునాయసంగా సెమీఫైనల్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది.పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ 19-21, 21-15,21-17 తేడాతో చైనాకు చెందిన లియాంగ్, వాంగ్ జోడీని మట్టికరిపించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ పిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది.ధోనీ, రోహిత్ కాదు.. నా ఫేవరేట్ ప్లేయర్ అతనే: సెహ్వాగ్ కొడుకుధోనీ, రోహిత్ కాదు.. నా ఫేవరేట్ ప్లేయర్ అతనే: సెహ్వాగ్ కొడుకుప్రిక్వార్టర్స్‌లో భారత ద్వయం ధ్రువ్-పిల 19-21, 21-12, 21-15తో టాంగ్ చున్-యింగ్ సూట్(హాంకాంగ్) జంటపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 8-21, 21-17, 21-23తో ఆండర్స్ ఆంథోన్సెన్(డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు.



# ఒక వారంలో డార్క్ సర్కిల్స్ తొలగిస్తుంది టొమాటో: మీరు ట్రై చేసి చూడండి



కంటి చుట్టూ ఉన్న నల్లటి వలయాలు మీకు నిద్ర సమస్య ఉందని మరియు చర్మ ఆరోగ్యాన్ని సరిగ్గా నిర్వహించలేదని సూచిస్తుంది. ముఖ్యంగా ఈ బ్లాక్ సర్కిల్ మీ అందాన్ని నాశనం చేస్తుంది మరియు మిమ్మల్ని చాలా అలసిపోయినట్లు కనబడేలా చేస్తుంది. శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన చర్మం పొందడానికి, మీరు కొంత చర్మ సంరక్షణ కలిగి ఉండాలి.చాలా మంది సన్‌స్క్రీన్ వాడుతున్నారు. ఇది సూర్యకిరణాల నుండి నష్టాన్ని నివారిస్తుంది మరియు కొంతమంది కంటి సారాంశాలను ఉపయోగిస్తారు. కానీ సరైన జాగ్రత్తలు లేకుండా వాడటం వల్ల డార్క్ సర్కిల్స్ తొలగించడానికి కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. కొన్ని సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా, మీ డార్క్ సర్కిల్ సమస్యను తగ్గించడానికి ఇంటి నివారణలు సహాయపడతాయి. డార్క్ సర్కిల్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ముఖ్యమైన పదార్థాలలో ఒకటి టమోటా.సహజ బ్లీచ్‌టొమాటోకు సహజంగా బ్లీచ్ చేసే సామర్థ్యం ఉంది. టమోటా పండు యొక్క గుజ్జును కంటి చుట్టూ ఉన్న నల్లని వలయాలను తొలగించడానికి సహాయపడుతుంది. టొమాటో ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందువల్ల ఇది చర్మం పొర మరియు రూపానికి ఉపయోగపడుతుంది. టమోటాలలో లైకోపిన్లు సూర్యుడి నుండి %ఖఎ% కిరణాల నుండి చర్మ నష్టాన్ని నివారిస్తాయి. టమోటాలలో యాంటీ ఏజింగ్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా మరియు యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి.ఈ ఆకర్షణీయమైన టమోటా పండు యొక్క ప్రయోజనాల కారణంగా, మీరు నల్లటి వలయాలను తొలగించడానికి ఇంట్లో టమోటాలు ఉపయోగించి ప్యాక్ తయారు చేసుకోవచ్చు. మేము మీకు ఆ గృహోపకరణాల వివరణ ఇస్తున్నాము.1. టొమాటో మరియు అలోవెరాఅలోవెరా జెల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి కంటి చుట్టూ ఎలాంటి నొప్పి, నల్లని వలయాలనున్నా ఇవి ప్రభావవంతంగా తొలగిస్తాయి.కావలసినవి1 టమోటా1 టేబుల్ స్పూన్ తాజా అలోవెరా జెల్ఉపయోగించిన పద్ధతిటమోటా పేస్ట్ చేయడానికి టమోటాలు రుబ్బుకోవాలి. ఈ పేస్ట్‌ను ఒక గిన్నెలో తీసుకోండి. దీనికి అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్ ను మీ కళ్ళ చుట్టూ వేయండి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి ఒకటి నుండి రెండు సార్లు వర్తించండి.2. టమోటా మరియు నిమ్మరసంచర్మం కాంతివంతం చేయడానికి నిమ్మరసం ఉత్తమమైన పదార్థాలలో ఒకటి. సిట్రిక్ యాసిడ్ యాంటీ ఏజింగ్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఇది మంటను నివారించగలదు. అదే కారణంతో ఇది నల్లటి వలయాల నివారణకు ఒక అద్భుతమైన హోం రెమెడీ.కావలసినవి:1 టేబుల్ స్పూన్ టమోటా పండ్ల రసంమరియు ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంఉపయోగించిన పద్ధతిఒక గిన్నెలో రెండు పదార్థాలను కలపండి. అందులో కాటన్ బంతిని ముంచి 10 నిముషాల పాటు మీ కళ్ళ చుట్టూ పూయండి. అప్పుడు మెత్తగా కడగాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ విధానాన్ని అనుసరించండి.3. టమోటా మరియు బంగాళాదుంపలుబంగాళాదుంపలోని ఎంజైమ్ మరియు కాటెకోలేస్ నల్ల మచ్చలను తగ్గించడానికి సహాయపడుతుంది. టమోటా యొక్క బ్లీచింగ్ లక్షణాలతో కలిపినప్పుడు, ఇది నల్ల వలయాలను తొలగించడానికి సహాయపడుతుంది.కావలసినవి:1 టమోటా1 బంగాళాదుంపఉపయోగించిన పద్ధతిటొమాటో గుజ్జును ఒక గిన్నెలో వేసి బాగా కొట్టండి. బంగాళాదుంపలను పీల్ చేసి దాని పేస్ట్ తయారు చేసుకోండి. టమోటా హిప్ పురీ మరియు బంగాళాదుంప పేస్ట్ రెండింటినీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మీ కళ్ళ చుట్టూ వర్తించండి. డ్రై అయ్యే వరకు అలాగే ఉంచండి. తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా రోజూ వర్తించండి, తద్వారా మీరు మంచి ఫలితాలను పొందవచ్చు.4. టమోటా, దోసకాయ మరియు పొదీనా దోసకాయ చర్మాన్ని మృదువుగా మరియు కళ్ళ చుట్టూ నొప్పిని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. పిప్పరమెంటు మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది మరియు కళ్ళ చుట్టూ ఉన్న నల్లటి వలయాలను తొలగించడానికి సహాయపడుతుంది.కావలసినవి:1




టేబుల్ చెంచా టమోటా హిప్ పురీ,ఒక టేబుల్ స్పూన్ దోసకాయ పేస్ట్,5-6 పిప్పరమెంటు ఆకులుఉపయోగించిన పద్ధతిఒక గిన్నెలో టమోటా పురీ తీసుకోండి. దీనికి దోసకాయ పేస్ట్ వేసి బాగా కలపాలి. మింట్ ఆకులను గ్రైండ్ చేసి పేస్ట్ తయారు చేసి మిశ్రమానికి జోడించండి. ఈ మిశ్రమాన్ని మీ కళ్ళ చుట్టూ 10 నుండి 15 నిమిషాలు వర్తించండి. కొద్దిసేపటి తర్వాత దాన్ని కడగాలి. దీన్ని వారానికి ఒకటి నుండి రెండు సార్లు వర్తింపజేయడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు.5. టొమాటో, కొత్తిమీర మరియు నిమ్మరసం చర్మం కాంతివంతం చేయడానికి నిమ్మకాయ చాలా మేలు చేస్తుంది. ఇది చర్మాన్ని శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

# జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే 10 రకాల కూరగాయలు



జుట్టు సమస్యల విషయానికి వస్తే, జుట్టు రాలడం మరియు జుట్టు పెరుగుదల ఆగిపోవడం చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలలో ఒకటి. మన జుట్టు అందంగా కనబడటానికి సరైన సంరక్షణ మరియు పోషణ అవసరం. మీరు మీ జుట్టుకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే తర్వాత జుట్టు రాలడం లేదా జుట్టు పల్చబడుతోందని ఫిర్యాదు చేస్తుంటారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, మీరు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించాలి, అదృష్టవశాత్తూ, మీ జుట్టు సమస్యలను నివారించడానికి మీ వంటగదిలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మీ జుట్టును తిరిగి పెరగడానికి మరియు జుట్టును నిగనిగలాడేలా చైతన్యం నింపడానికి సహాయపడతాయి. మేము మీ ఇంట్లో సులభంగా లభించే కూరగాయలు జుట్టు పెరుగుదలను ఏవిధంగా ప్రోత్సహిస్తాయో ఇప్పుడు చూద్దాం... మీ జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన విటమిన్లు మరియు పోషకాలు అవసరం మరియు ఈ కూరగాయలు మీ జుట్టుకు చాలా అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి, వీటిని జుట్టుకు వాడటం వల్ల ఒత్తైన జుట్టు, పొడవాటి మరియు బలమైన జుట్టును మీరు పొందుతారు ఇప్పుడు ఈ కూరగాయలను పరిశీలించి, జుట్టు పెరుగుదలను పెంచడానికి అవి ఎలా సహాయపడతాయో చూద్దాం... 1. ఆకుకూరలు ఆకుపచ్చ ఆకు కూరలు, ముఖ్యంగా బచ్చలికూర తినడానికి మన తల్లులు మనల్ని ఎలా సపోర్ట్ చేశారో గుర్తుందా?అవును, ఆకుకూరలు ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాలు అందిస్తాయి. బచ్చలికూరలో ఇనుము మరియు మెగ్నీషియం మరియు విటమిన్లు ఎ, సి మరియు డి వంటి ముఖ్యమైన పోషకాల గొప్ప మూలం . ఇది మీ జుట్టు పెరుగుదలను పెంచటమే కాకుండా ఆరోగ్యకరమైన జుట్టును కాపాడుకోవడానికి సహాయపడతాయి. 2. బీట్‌రూట్ బీట్‌రూట్ లో విటమిన్లు మరియు ఖనిజాలతో నిండి ఉంటుంది, మరియు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించినప్పుడు జుట్టు పెరుగుదలను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది . బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి గొప్ప యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది మరియు ఇది జుట్టు రాలడాన్ని తగ్గించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి తలలో కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కూరగాయలలో ఉండే లైకోపీన్ జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందని నిరూపించబడింది. 3. గుమ్మడికాయ గుమ్మడికాయలో ప్రోటీన్లు, ఖనిజాలు మరియు విటమిన్లు సి మరియు ఇ (ఇవి బలమైన యాంటీఆక్సిడెంట్లు) నిండి ఉంటాయి మరియు జుట్టు పెరుగుదలను ఉత్తేజపరిచే గొప్ప ఔషధంగా నిరూపించబడింది. గుమ్మడికాయలో ఉండే విటమిన్ సి మరియు జింక్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. విటమిన్ ఇ ఫ్రీ రాడికల్స్ నష్టాన్ని నివారిస్తుంది మరియు పొడవాటి మరియు ఒత్తైన జుట్టును ఇవ్వడానికి తలలో రక్త ప్రసరణను పెంచుతుంది 4. దోసకాయ కూరగాయలలో దోసకాయ విటమిన్ ఎ, సి మరియు కె మరియు ఫాస్ఫరస్, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము వంటి ముఖ్యమైన ఖనిజాల వనరులు ఇవి మీ జుట్టు నుండి ప్రోటీన్ నష్టాన్ని నివారించడంలో సహాయపడటమే కాకుండా మీ తలలో జుట్టును పోషించుట మరియు ఒత్తుగా, మెరిసే జుట్టును పొందుతారు. 5. ఉల్లిపాయ మీ జుట్టును పోషించుకోవడానికి ఉల్లిపాయ ఒక అద్భుతమైన పదార్థం. జుట్టు పెరుగుదలను ఉత్తేజపరిచేందుకు కొల్లాజెన్ ఉత్పత్తిని మరియు తలలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే జింక్, సల్ఫర్ మరియు ఇనుము వంటి ముఖ్యమైన ఖనిజాలు ఇందులో ఉన్నాయి. జుట్టుకు క్రమం తప్పకుండా ఉల్లిపాయను ఉపయోగించినప్పుడు మీ జుట్టు తిరిగి పెరగడానికి దారితీస్తుందని అధ్యయనం పేర్కొన్నది. 6. టొమాటోస్ టొమాటోస్ విటమిన్ సి కి గొప్ప మూలం, ఇది బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు తలలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి మరియు మీ తల నుండి ధూళి మరియు మలినాలను తీయడానికి సహాయపడుతుంది మరియు తద్వారా జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. 7. చిలగడదుంపలు తీపి బంగాళాదుంపలు బీటా కెరోటిన్ పుష్కలంగా కలిగి ఉంటాయి, ఇది ఆరోగ్యకరమైన తలను నిర్వహించడానికి మరియు జుట్టు పెరుగుదలను పెంచడానికి సమర్థవంతమైనది మరియు సమర్థవంతమైన ఔషధంగా చేస్తుంది. అంతేకాకుండా, ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు అవసరమైన విటమిన్ సి మరియు కొవ్వు ఆమ్లాలు కూడా ఇందులో ఉన్నాయి. 8. క్యారెట్లు క్యారెట్‌లో విటమిన్లు ఎ, సి, బి 7 వంటి విటమిన్లు ఉంటాయి, ఇవి జుట్టుకు అధికంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఇవి తలపై సెబమ్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి సహాయపడుతాయి. ఇంకా, ఈ విటమిన్లు జుట్టును బలోపేతం చేయడానికి మరియు ఒత్తైన, మెరిసే జుట్టుతో మిమ్మల్ని అందంగా మార్చుతాయి. 9. కరివేపాకు జుట్టు రాలడాన్ని నివారించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి కరివేపాకు బాగా తెలిసిన నివారణ.

# పాదాల పగుళ్లు పోగొట్టి మృదువుగా..కోమలంగా మార్చే అరటి మాయిశ్చరైజర్, ఏం చేయాలి, ఎలా చేయాలి?



మహిళలు అందం విషయంలో ఏ మాత్రం రాజీ పడరు. అందరిలోకి తామే అందంగా కనబడాలని కోరుకుంటారు. అందం అంటే ముఖం నుండి పాదాల వరకు అందమైన చర్మ సౌందర్య, శరీర సౌష్టవం అంతకు తగ్గట్లు అందంగా అలకరించుకోవడం. అందంగా ఉండాలని ప్రతి అమ్మాయి , మహిళ కోరుకుంటుంది. అయితే అది ముఖం వరకే పరిమితం అవుతుంది. అందంగా కనబడాలంటే ముఖం ఒకటి సంరక్షించుకుంటే సరిపోదు, కాళ్ళు, చేతులు కూడా అందంగా కనబడాలి. స్త్రీలు, ముఖానికి తీసుకున్నంత శ్రద్ధ కాళ్ళపై చూపరు. ముఖం అందంగా కనబడుతుంది, కానీ పాదాలు చూస్తే పగుళ్లతో చీకాకు పెడుతుంది. అలాంటప్పుడు పాదాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. పాదాలను పద్మాల్లా వర్ణిస్తుంటారు కవులు. పాదాలపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే పాదాలు పద్మాల్లా సున్నితంగా.. కోమలంగా..ఎలా ఉంటాయి.!పాదాలు మృదువుగా ఉంటే అందంగా ఉంటాయని! అలా అందంగా, శుభ్రంగా పాదాలను ఉంచుకోడానికి ప్రయత్నిస్తే పాదాలు పద్మాలుగా మారవచ్చు. దాంతో ముఖానికి మాత్రమే కాదు, పాదాలకు మంచి కాంప్లిమెంట్లు వస్తాయి. మరి పాదాల పగుళ్లను పోగొట్టుకోవడానికి ఒక చిన్న చిట్కా ఉంది. దానికి గురించి తెలుసుకుందాం.. కావల్సినవి అరటిపండ్లు: 2 మంచి నీళ్లు ఏం చేయాలి: 1. బాగా పండిన అరటి పండ్లను రెండు తీసుకుని, తొక్క తీసి లోపలి అరటిపండును మెత్తగా గుజ్జు తయారుచేసుకోవాలి. అరటిపండ్లు ఖచ్చితంగా పండైనవి మాత్రమే తీసుకోవాలి. పచ్చివాటిలో యాసిడ్స్ ఉండటం వల్ల ఇవి చర్మంపై ఉపయోగించడానికి కఠినంగా ఉంటుంది. 2. ఈ అరటి పండు గుజ్జును పాదాల మొత్తానికి అప్లై చేసి సున్నితంగా మర్ధనా చేయాలి. 3. కాలి వేళ్లతో సహా, కాలి మడమలు, కాలి వేళ్లు, వేళ్ల సందులకు కూడా గుజ్జును చేర్చి, చిన్న మసాజ్‌లాంటిది ఇవ్వండి. అలా రెండు పాదాలకూ రాసి, అరగంట అలాగే వదిలేయాలి. 4. అరగంట తర్వాత క్లీన్ వాటర్ తో పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఎంత తరచుగా ఈ పద్ధతి అనుసరించాలి? ఈ ఫూట్ మాస్క్ పద్ధతి ప్రతి రోజూ రాత్రి నిద్రించడానికి అనుసరిస్తుంటే మంచి ఫలితాలను పొందుతారు. పాదాల పగుళ్లను నివారించడంలో అరటి పండు ఎలా పనిచేస్తుంది: అరటి పండు న్యాచురల్ స్కిన్ మాయిశ్చరైజర్. అంటే చర్మాన్ని తేమగా ఉంచే స్వభావం గలది. బి6 మరియు సి, పొటాషియం లు ఉండటం వల్ల స్కిన్ ఎలాసిటిని మెరుగుపరుస్తుంది. పగిలిన పాదాలను, పొడిబారిన పాదాలను పాదాలను సున్నితంగా మార్చుతుంది. అలాగే అరటి తొక్కలోని అమినో యాసిడ్స్ చర్మంను హైడ్రేషన్లో ఉంచుతుంది.



# దాల్చిన చెక్కలో స్కిన్ హెయిర్ బ్యూటీ బెనిఫిట్స్, ఎలా వాడాలి?




వివిధ రకాల వంటల్లో దాల్చిన చెక్కను వాడతారు. దీనిని జోడించడం వలన వంటకాల ఫ్లేవర్ పెరుగుతుంది. స్వీట్స్ దగ్గరనుంచి అన్ని రకాల వంటకాల తయారీలో దీనిని వాడటం వలన ఆ వంట రుచి మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి సాంప్రదాయ వంటకాలలో దాల్చిన చెక్కను కచ్చితంగా వాడతారు. వంటలకు రుచికి మాత్రమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, చర్మ అందాన్ని, జుట్టు అందాన్ని మెరుగుపరచడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. ఈ రోజుల్లో అనేక స్కిన్ డిజార్డ్స్ కొరకు దాల్చిన చెక్కను విరివిగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ఆరోమా థెరఫీ మరియు కాస్మోటాలజీ వంటి వాటిలో వాడుతున్నారు. దాల్చిన చెక్కలో న్యూట్రియెంట్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. పొటాషియం, మాంగనీస్, కేల్షియం, జింక్ మరియు ఐరన్ లకు నిలయంగా దాల్చిన చెక్కను చెప్పుకోవచ్చు. అందువల్ల ఆరోగ్యంతో పాటు, చర్మ, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి సహాయపడుతాయి. పరిశోధన ప్రకారం దాల్చిన చెక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ ఏజింగ్ లక్షణాలను తగ్గిస్తుంది. అలాగే ఇందులో ఉండే విటమిన్స్ మరియు మినిరల్స్ స్కిన్ టోన్ మెరుగుపరుస్తుంది. అలాగే జుట్టు ప్రకాశంతంగా మార్చుతుంది. దాల్చిన చెక్క అన్ని రకాల చర్మతత్వాలకు ఉపయోగించవచ్చు. ఇది చర్మ రంధ్రాలను మాపుతుంది, చర్మం స్మూత్ గా తయారవుతుంది. దాల్చిన చెక్కను రెగ్యులర్ గా ఉపయోగిస్తే జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. దాల్చిన చెక్కలో దాగున్న మరికొన్ని బ్యూటీ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. జుట్టుకు మంచి పోషణ అందిస్తుంది: దాల్చిన చెక్క జుట్టుకు క్లెన్సర్ పనిచేసి కావల్సిన పోషకాలను అందిస్తుంది. దాల్చిన చెక్కకు కొద్దిగా పెసరపిండి జత చేసి తలకు మాస్క్ లేదా వాటర్ లో కలిపి క్లెన్సర్ గా కూడా ఉపయోగించవచ్చు. ఇది తలలో మురికి మరియు చుండ్రును ప్రభావంతంగా తొలగిస్తుంది. జుట్టుకు మంచి షైనింగ్ వస్తుంది: దాల్చిన చెక్క జుట్టు మొదళ్ళను బలోపేతం చేసి, జుట్టుకు కావల్సిన షైనింగ్ ను అందిస్తుంది. దాల్చిన చెక్క పొడికి కొద్దిగా తేనె మరియు ఆలివ్ ఆయిల్ జత చేసి జుట్టుకు మాస్క్ వేసుకోవాలి. ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయడం ద్వారా బెస్ట్ రిజల్ట్ పొందుతారు.



జుట్టు ఆరోగ్యంగా స్ట్రాంగ్ మరియు సాఫ్ట్ గా పెరుగుతుంది దాల్చిన చెక్కను హెయిర్ మాస్క్ గా వేసుకోవడం వల్ల జుట్టు స్ట్రాంగ్ గా, షైనింగ్ తో సాఫ్ట్ పెరుగుతుంది. దాల్చిన చెక్క పౌడర్ ఒక బౌల్లో తీసుకుని దానికిఒ గుడ్డులోని మిశ్రామన్ని వేసి, తేనె మరియు ఆలివ్ ఆయిల్ జత చేసి మూడింటిని మిక్స్ చేయాలి. దీన్ని హెయిర్ ప్యాక్ గా వేసుకుని అరగంట అలాగే ఉంచి , తర్వాత షాంపుతో తలస్నానం చేయాలి. దాల్చిన చెక్క మరియు తేనెను డైలీ హెయిర్ కండీషనర్ గా ఉపయోగించవచ్చు. మొటిమలు, మచ్చలను నివారణకు దాల్చిన చెక్కలోని యాంటీ సెప్టిక్ గుణాలు మొటిమలు, మచ్చలను ఎఫెక్టివ్ గా



నివారిస్తుంది. దాల్చిన చెక్క పౌడర్ కు కొద్దిగా తేనె జోడించి, మిక్స్ చేసి ప్రభావిత ప్రదేశంలో అప్లై చేసి 20 నిముషాల తర్వాత కడగాలి. దాంతో మొటిమలు, మచ్చలు మాయం అవుతాయి. ఎగ్జిమా నయం చేస్తుంది. చర్మ సమస్యల్లో ఒకటి అయినా ఎగ్జిమాను క్యూర్ చేయడంలో మరియు డ్రై స్కన్ నివారించడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క పౌడర్ మరియు తేనె సమంగా తీసుకుని మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. కొద్దిసేపటి తర్వాత నీటితో కడగాలి. ఏజింగ్ లక్షణాలను నివారిస్తుంది: దాల్చిన చెక్కను ఎక్కువగా చర్మ సంరక్షణలో భాగంగా ఉపయోగిస్తుంటారు. ఇది కొల్లాజెన్ ప్రొడక్షన్ ను పెంచుతుంది . దాంతో ఎలాంటి సైటో టాక్సిక్ ప్రభావంకు గురికాకుండా ఏజింగ్ లక్షణాలను నివారిస్తుంది. ఉత్తమ ఫలితాల కోసం తేనె చేర్చుకోవచ్చు. ఫేస్ స్క్రబ్బర్ గా పనిచేస్తుంది: దాల్చిన చెక్క పౌడర్ చర్మానికి స్క్రబ్బర్ గా పట్టిస్తుంది. చర్మంలో మృత కణాలను తొలగిస్తుంది. బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది.




# సుందరి భీగీ సారి కూడా ఓపెనింగ్స్ తెచ్చి పెట్టలేదు..!



జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని హిందీలో చేసిన మరో మూవీ 'పరం సుందరి'. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించాడు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి బాలీవుడ్ ప్రేక్షకుల్లోనే కాకుండా సౌత్ ప్రేక్షకుల్లోనూ అంచనాలు పెరుగుతూ వచ్చాయి. ఎందుకంటే ఈ సినిమా సౌత్ ఇండియా నేపథ్యంలో తెరకెక్కింది. ఎక్కువగా కేరళలో ఈ సినిమాను షూటింగ్ చేయడంతో పాటు, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కావడం వల్ల పరమ్ సుందరి సినిమాను హిందీ ప్రేక్షకులతో పాటు సమానంగా సౌత్ ప్రేక్షకులు చూడాలి అనుకున్నారు. సినిమా నుంచి వచ్చిన ఒక్కొక్క అప్‌డేట్ సినిమాపై అంచనాలు మరింతగా పెంచాయి అనడంలో సందేహం లేదు. కానీ చివరకు సినిమా ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహంను చవి చూసింది. వేరే లెవెల్ లో ఉందిగా! బుక్ మై షో లో పరం సుందరి బుకింగ్స్ సాధారణంగా సౌత్ ఇండియాలో ముఖ్యంగా టాలీవుడ్, కోలీవుడ్‌లో ఈ స్థాయి పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యి, హైప్ వస్తే ఖచ్చితంగా పెద్ద హీరోల స్థాయిలో సినిమాలు ఓపెనింగ్‌ను దక్కించుకుంటాయి. కానీ పరమ్ సుందరి బాలీవుడ్‌లో అడ్వాన్స్ బుకింగ్ విషయంలో చాలా నిరాశను మిగిల్చింది. బుక్ మై షో ఇతర బాక్సాఫీస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దేశం మొత్తం మీద కనీసం 35 వేల టికెట్లు అమ్ముడు పోలేదు. ఇది బాలీవుడ్ ఇండస్ట్రీ పరిస్థితికి అద్దం పడుతోంది. మహావతార్ నరసింహా సినిమా విడుదలైన నెల రోజుల తర్వాత కూడా వీకెండ్ లో లక్షకు పైగా టికెట్లు అమ్ముడు పోతున్నాయి. కానీ పరమ్ సుందరి కి మాత్రం పెద్దగా బుకింగ్ కావడం లేదు. ఉత్తేజ్ జాన్వీ కపూర్ పరం సుందరి షో పరమ్ సుందరి నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పూర్తి స్థాయి రివ్యూలు వచ్చిన తర్వాత, మౌత్ టాక్‌ను అనుసారం ముందు ముందు షో లు, రాబోయే రోజుల కలెక్షన్స్ ఆధారపడి ఉంటాయి. ఇప్పటి వరకు పరమ్ సుందరి ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహపరిచింది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. జాన్వీ కపూర్ అందం, సిద్దార్థ్ మల్హోత్ర యొక్క గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో పరమ్ సుందరి విడుదల రోజు వరకు ఖచ్చితంగా రూ.10 కోట్లకు మించి అడ్వాన్స్ బుకింగ్ ద్వారా రాబడుతుందని అంతా భావించారు. కానీ అనుకున్నది తలకిందులు అయింది, అడ్వాన్స్ బుకింగ్ మరీ ఇంత నీరసంగా ఉంటుందని ఊహించలేదని స్వయంగా బాక్సాఫీస్ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. భీగీ సారి పాటలో జాన్వీ అందాల ఆరబోత ఈ సినిమాలోని భీగీ సారి పాట లో జాన్వీ కపూర్ చీర కట్టి రెయిన్ డాన్స్ చేసింది. ఈ మధ్య కాలంలో చీర కట్టులో తడిసిన అందాలతో డాన్స్ చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉంటారు. సిద్దార్థ్, జాన్వీ కపూర్‌ల రెయిన్ డాన్స్, రొమాంటిక్ నెంబర్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సినిమా కి ఖచ్చితంగా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతుందని అంతా భావించారు. ఆ పాట విడుదల సమయంలో సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాన్ని చూసి ఖచ్చితంగా మినిమం ఓపెనింగ్స్ ను అంతా ఆశించారు. కానీ తీరా చూస్తే సినిమా ఓపెనింగ్స్ విషయంలో తీవ్రంగా నిరాశను చవిచూడాల్సి వచ్చింది. సినిమాకు పాజిటివ్ టాక్ దక్కి, హిట్ వైపు దూసుకు పోయి, భారీ వసూళ్లను పరమ్ సుందరి దక్కించుకుంటుందేమో చూడాలి. జాన్వీ కపూర్ ఈ సినిమాతో అయినా బాలీవుడ్‌లో బ్రేక్ దక్కించుకుంటుందా అనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది



# సూపర్ 'సుందరకాండ'.. షాక్ ఇస్తున్న లెక్కలు..!

ఒక సినిమా బాగుంది అంటే ఆ సినిమా చూసేందుకు కచ్చితంగా ప్రేక్షకులు ముందుకొస్తారు అన్న దానికి మరో ఉదాహరణ గా నిలుస్తుంది సుందరకాండ. సినిమా రిజల్ట్ రివ్యూస్ మీద ఆధారపడి ఉందని కొందరు దర్శక నిర్మాతలు అంటారు. కానీ మంచి సినిమాను ఏ రివ్యూస్ ఆపలేవు. అలాంటి స్పెషల్ వైబ్ ఇస్తుంది సుందరకాండ. ఈ సినిమా విషయంలో మేకర్స్ ముందు నుంచి ఉన్న కాన్ఫిడెన్స్ చూసి అందరు మేకర్స్ ఇంతే కదా అనుకున్నారు. కానీ సినిమా రిలీజ్ అయ్యాక చూసి షాక్ అవుతున్నారు. సరైన టైం లో సరైన సినిమా.. నారా రోహిత్ కి సరైన టైం లో సరైన సినిమాగా సుందరకాండ వచ్చింది. ఈ సినిమాను కంప్లీట్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దిన విధానం ప్రేక్షకులకు బాగా నచ్చేసింది. అందుకే సినిమా మౌత్ టాక్ తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఎప్పుడు చెబుతున్నట్టుగానే థియేటర్ లో రిలీజైన సినిమా పరిస్థితి ఏంటన్నది సోషల్ మీడియాలో తొంగి చూస్తే చాలు మ్యాటర్ అర్ధమవుతుంది. రిలీజ్ రోజు నుంచి సుందరకాండ గురించి సోషల్ మీడియాలో పాజిటివ్ విషయాలు చర్చిస్తున్నారు. సినిమా ఎంటర్టైన్మెంట్, సత్య కామెడీ, ఇంటర్వెల్ ఇలా ప్రతి విషయం గురించి డిస్కషన్ చేస్తున్నారు. ఇవే కామన్ ఆడియన్స్ ని థియేటర్ కి వెళ్లేలా చేస్తున్నాయి. ఈ క్రమంలో సుందరకాండ తక్కువ అంచనాలతో రిలీజ్ కాగా సినిమా డే 1 వసూలు చేసిన దాని కన్నా డే 2 ఎక్కువ కలెక్షన్స్ రాబట్టింది. ఎలాగు ఈరోజు కూడా కలెక్షన్స్ బాగుండేలా ఉన్నాయి.

# మల్లూ బ్యూటీ కొత్త లుక్ ఊహించలేదే



కొందరు ఎంతగా నియంత్రించాలనుకున్నా అధిక బరువు సమస్య నుంచి బయటపడలేరు. అదే జాబితాలో ఉంది నివేద థామస్. ఈ బ్యూటీ తనదైన అందం, ప్రతిభతో పాటు మంచి మాట తీరుతోను అందరి హృదయాలను కొల్లగొడుతుంది. నివేద థామస్ ఒక మలయాళీ అమ్మాయి అయినా కానీ, తెలుగులో అద్భుతంగా మాట్లాడి మనసుల్ని గెలుచుకుంటుంది. అందుకే ఈ బ్యూటీ రేసులో వెనకబడటాన్ని అభిమానులు సహించలేకపోతున్నారు. అయితే నివేద ఇటీవల అవకాశాలు అందుకోలేకపోవడానికి కారణం 'అధిక బరువు' సమస్య అని చెబుతున్నారు. ఇటీవల కొంతకాలంగా నివేద అదుపు తప్పి బరువు పెరగడం తీవ్ర ఆందోళనలకు కారణమైంది. ఇదే తీరుగా బరువు పెరుగుతూ ఉంటే, మునుముందు మమ్మీ, ఆంటీ పాత్రలకు కూడా ఎంపికవ్వడం కష్టమని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. వేరే లెవెల్ లో ఉందిగా! నివేద తిరిగి నిన్ను కోరి, బ్రోచేవారెవరురా లో కనిపించినట్టుగా హీరోయిన్ మెటీరియల్ లుక్‌తో కనిపించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కానీ నివేద మాత్రం దీనికోసం జిమ్ లో కసరత్తులు చేయకపోవడం, అదనంగా శ్రమించకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. అయితే నివేద ఉన్నట్టుండి ఇటీవల కొత్త ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈసారి కొంత బరువు తగ్గి అందంగా కనిపించింది. లేటెస్ట్ ఫోటోషూట్ చూడగానే అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. నివేద ఈజ్ బ్యాక్! అంటూ ఫ్యాన్స్ తమ ఫేవరెట్ నటికి వెల్ కం చెబుతున్నారు. 2025 గదర్ అవార్డుల్లో కనిపించిన రూపానికి ఇప్పటికి చాలా మెరుగ్గా కనిపిస్తోంది. ఇప్పుడు బరువు తగ్గింది. ఇంకా మునుముందు బరువు తగ్గేందుకు ఆస్కారం ఉందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. నివేద ఇదే తీరుగా కసరత్తులతో మరింత స్లిమ్ గా మారాలని కోరుకుంటున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే ... ఇటీవల '35- చిన్న కథ కాదు' అనే చిత్రంలో ఒక స్కూల్ పిల్లాడికి తల్లిగా నటించిన నివేద థామస్ తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటనకు గాను గద్దర్ అవార్డ్స్ లో ఉత్తమ నటి పురస్కారాన్ని గెలుచుకుంది. ప్రస్తుతం బరువు తగ్గుతోంది. మునుముందు ఇంకా స్లిమ్ గా మారి టాలీవుడ్ లో మరిన్ని చిత్రాల్లో నటించేందుకు అవకాశం ఉందని భావిస్తున్నారు.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**